సంపుటము 11, సంచిక 141

గోలకొండ పత్రిక

100593

హైదరాబాదు, గురువారము 30 - 5 - 1957

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు 7 నయా పైసలు

నిరశనదీక్ష

ప్రకాశపగిర్జిలోకిలో జరిగిన ... పండిత వీరప్రకాశ్ ... దీక్ష చేయడానికి కార్యా ... తలపడ నున్నట్లు వెల్ల ... ఫాతే లేనప్పుడు దాన్ని ... గోవధకు సంబంధించిన ... ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం శతాబ్ద్యు ... వధనిషేధించక పోవడం విచిత్రమని పండిత ... అన్నారు. గోవధ ఖురాన్‌లో చెప్పబడ లేదుగనుక ... చుటకు ముస్లింలుకూడా తోడ్పడ గలరని పండిత బుద్ధ ... లంకార్ ఆశించారు.

విద్యార్థి ... మెడిసి ... రైల్వే ఉద్యోగుల ... మొదలైన ... లో పరిష్కారం ... ప్రత్యేక ... పులు ఇస్తున్నారు, ... కేవరములను అర్హులున్న వారికి పరీక్షలు లేవు,

"ఉస్మాన్" ఆప్టల్ మిక్ రిఫ్రాక్షన్ క్లినిక్.

87-2 సరోజినీ ... సికింద్రాబాదు. ఫోన్: 61946.

గొంతులుకోసికాదు, త్యాగంచేసి సామ్యవాదం సాధించాలి

ఆంధ్ర ప్రదేశ్ అంతటా ప్రకాశం అస్థినిమజ్జనం

సలాంఛనంగా హైద్రాబాద్, కర్నూలు, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, వాల్తేరులలో

హైద్రాబాదు, మే 29

ఆంధ్ర కసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి అస్థికలు నేటి ఉదయం హైద్రాబాద్, కర్నూలు, ఖమ్మం, విజయవాడ, రాజమండ్రి, వాల్తేరులవద్ద పవిత్ర నదీజలాలలో అధికారలాంఛనాలతో కలపబడినవి.

మూసీ, ఈసా నదుల సంభేదమైన సంగంలో నేటి ఉదయం పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావు అధికార లాంఛనాలతో ప్రకాశంగారి అస్థికల్ని నీటకలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, హోం మంత్రి శ్రీ రంగారెడ్డి, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ మందుముల నర్సింగరావు, చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్, నగర పోలీసు కమిషనర్ శ్రీ విజయకుమార్ నాయుడు, వందలాది హైద్రాబాద్ ప్రజలు ప్రశాంతంగా జరిగిన ఈ ఉత్సవంలో పాల్గొ ... ఇంతకు ముందు చాల మంది వారులు గాంధీ భవనంవద్ద ప్రకాశంగారి అస్థికలకు శ్రద్ధాంజలి ఘటించారు. స్త్రీలు భజనలుచేసి, రాంధూళ తదితర పాటలు పాడారు. పోలీసులు వందన సమర్పణం చేశారు, ఆ తరువాత అలంకరించబడిన అస్థికలపాత్ర పోలీసు ట్రక్కులో ప్రధానవీధులగుండా ఊరేగింపుగా సంగం తీసుకొని వెళ్ళి, గాంధీజీ సమాధివద్ద వాటిని పెట్టారు. అస్థికలు నీటకలిపేముందు పోలీసులు వందనసమర్పణం చేశారు.

ఖమ్మంవద్ద మునేరులో

ప్రకాశం పంతులుగారి పవిత్రాస్థికలు నేటి ఉదయం ఖమ్మం రైల్వేస్టేషనుకు కొనితీసుకొనబడినవి. జిల్లా కలెక్టరు, ఇతర అధికార్లు, అనధికార ప్రముఖులతోసహా చాలామంది ప్రజలు స్టేషను వద్దకు వచ్చారు. పవిత్రాస్థికలు నిక్షేపించబడిన పాత్రను స్థానికప్రముఖుడు శ్రీ పి. సాంబశివరావు సగౌరవంగా స్వీకరించి స్టేషనునుండితీసుకొనివెళ్లారు. పోలీసు దళం వందనసమర్పణ చేసింది. అనంతరం అస్థిపాత్రను అలంకరింపబడిన ఒకబండిపై వుంచి ఊరేగింపుగా గాంధీ చౌకువద్దకు తీసుకు వెళ్ళారు. ఉదయం 8 గంటలవరకువాటినిప్రజలు సందర్శించేనిమిత్తం అక్కడవుంచారు. ఉదయం 7-30 గంటల నుండి 8-15 వరకు ఒక బహిరంగ సభ ఏర్పాటు చేయబడింది. ప్రకాశంగారు దేశసేవలో చేసిన త్యాగాలనుగురించి కిశోర్ లెక్చరుగారు ఇతరులు సభలో ప్రసంగించారు. ఉదయం 8-15 గంటలకు అస్థిపాత్రను పెద్ద ఊరేగింపుతో నధివద్దకు తీసుకు వెళ్ళి, హిందూస్మార్త ఆచారాల ననుసరించి యథావిధి కర్మకాండ జరిపిన అనంతరం, మునేరులో అస్థికలు కలిపారు.

విజయవాడలో ఊరేగింపు

విజయవాడలో స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు అస్థికల్ని కృష్ణానదిలో కలిపారు. డా॥ టి. వి. ఎస్. చలపతిరావు ప్రఖ్యాత పురప్రముఖులు, ప్రజలు యీ సందర్భంలో తుది వందనం చేశారు.

27వ తేదిసాయంత్రం 6-30 గంటలకు రైల్వేస్టేషనులో ప్రత్యేకంగా యేర్పరిచిన స్థలానికి అస్థికలు హైద్రాబాద్ నుండి చేర్చబడ్డాయి. కలెక్టరు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, సబ్‌కలక్టరు యితర రెవెన్యూ పోలీసు ఉద్యోగస్తులు విచ్చేశారు. 20 వేల మంది ప్రజలు సుమారు రెండు వందల మంది పోలీసులు చితాభస్మం తీసుకవచ్చిన రైలు ఆగగానే క్రమబద్ధంగా నిలచి" ఆంధ్రకేసరి జోహార్ నినాదాలు సలిపారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం, పేటబాబయ్య; వేములకూర్మయ్య, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. సుందరయ్య, ఆంధ్ర ప్రజా పార్టీ నాయకుడు డా॥ టి. వి. యస్. చలపతిరావు, రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకటరావు, మరుపిల్ల చిట్టి ప్రభృతి నాయకులు యెల్లరూ విచ్చేసినారు. చితాభస్మపాత్రను ఆంధ్ర శాసనసభ స్పీకరు శ్రీ కాళేశ్వరరావు సంతులు అందుకొనినారు, ప్రత్యేకముగా అలంకరించిన మోటారు లారీలో గొప్ప ఊరేగింపులో ప్రకాశంగారి శిలా విగ్రహం మీదినుండి, రాష్ట్ర కాంగ్రెసు కార్యాలయం మీదుగా, మ్యూజియం దగ్గరకు తీసుకపోయి, ప్రత్యేకముగా అలంకృతమైన స్థలంలో అస్థికల పాత్రను వుంచారు. ప్రకాశంగారి అస్థికలను కాళేశ్వరరావు అందుకొని వస్తున్నపుడు గౌరవపురస్సరంగా పోలీసులు పైకి తుపాకులను పేల్చారు. ప్రకాశంగారి విగ్రహం దగ్గరకు ఊరేగింపు రాగానే అచ్చట పదినిమిషములసేపు కాళేశ్వరరావుగారు ప్రసంగించారు.

ఆంధ్రకేసరితో తన పరిచయాన్ని జ్ఞాపకం చేస్తూ ఆయన మహావీరుడని అంతటి త్యాగంచేసిన నాయకుడు యావద్భారతమునకే లేడని వినుతించారు. విశాలాంధ్ర నిర్మాత పంతులుగారేనని ఆయన చేయూతనియకున్నచో విశాలాంధ్ర యేర్పడేది కాదని చెప్పారు.

ఈ ఉదయం కృష్ణానదిలో అస్థి నిమజ్జనం జరిగిన కార్యక్రమంలో లక్షజనం పాల్గొన్నది. 31 న వేలాది జనులకు అన్నదానంజరిపించే యేర్పాటులు ఆంధ్ర ప్రజాపార్టీ పట్టణ సంఘం చేస్తున్నది. ఆ దినం సాయంత్రం ఆడిటోరియంలో బహిరంగ సభ అన్ని పార్టీల ఆధ్వర్యమున జరుపనేర్పాట్లు జరిగినవి.

కర్నూలులో

కర్నూలులో కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య అధికార లాంఛనాలతో తుంగభద్రా నదిలో ప్రకాశంగారి అస్థికల్ని కలిపారు.

ఆ అస్థికలు గల పేటిక హైద్రాబాద్ నుండి రైలులో వచ్చింది. స్టేషనులో మంత్రి సంజీవయ్య, కలక్టర్ శ్రీ పి. జి. జేమ్సు తదితర జిల్లా అధికారులు ఆ పేటికను అందుకొన్నారు, ఆ తరువాత దానిని ఊరేగించి ప్రజల దర్శనార్థం కొంతసేపు మునిసిపల్ హైస్కూలులో ఉంచారు. ఆ తరువాత నదిలో కలుపబడినవి.

వాల్తేరులో

భారత ప్రభుత్వ కంటోలా సలహా సంఘాధ్యక్షులు, ప్రకాశంగారి అంతరంగికులు అయిన శ్రీ కొన్నేటి విశ్వనాథంగారు వాల్తేరులో బంగాళాఖాతంలో నేడు అధికార గౌరవంతో ప్రకాశంగారి అస్థికల్ని నీటకలిపారు. విశాఖపట్నం జిల్లా అధికార అనధికార ప్రముఖులంతా ఈ సందర్భంలో హాజరైనారు.

ACCURATE DISPENSING
GANESH
MEDICAL HALL
Sultan Bazar - Hyderabad
(PHONE 15440)

బుధవారం-29వ తేదీ-ఉదయం ఆంధ్రసింహుడు పద్మభూషణ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు ప్రకాశంగారి అస్థికలను సంగంలో కలిపారు. మంత్రులు శ్రీయుతులు సంజీవరెడ్డి, జె. వి. నరసింగరావు, కొండా వెంకటరంగారెడ్డి, మందుముల నరసింగరావు మున్నగువారు, అధికారులు, అనేక మంది ప్రజలు యీ సందర్భంలో హాజరైనప్పటి చిత్రం.



రాజమండ్రిలో

రాజమండ్రిలో శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణగారు గోదావరి నదిలో ప్రకాశంగారి అస్థికల్ని కలిపారు రాజమండ్రి పుర ప్రముఖులు ఆ ఉత్సవాన్ని తిలకించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైద్రాబాదు, మే 29

గత ఏప్రిల్ నెలలో జరిగిన ఎం. ఎస్. సి. ఎం. ఏ. పరీక్షలలో ఈ క్రింది నంబర్లు గలవారు కృతార్థులైనారు:

ఎం ఎస్. సి. (ప్రీవియస్)

ఫిజిక్స్ 1 2 3 4 5 6 8 9 10 12 14 15 18 20.

ఎం. ఎస్. సి. (ఫైనల్)

ఫిజిక్స్

ప్రథమ శ్రేణి మెరిట్ ప్రకారం: 81 84 92 93 92 89 93.

ద్వితీయ శ్రేణి 85 87 88 90 91 94 95 96 97.

ఎం. ఏ. (ప్రీవియస్)

చరిత్ర 114 115 116 117 118 119 120 122 125 128 130.

ఎం. ఏ. ఫైనల్

చరిత్ర ద్వితీయ శ్రేణి 888 884 886 887.

తృతీయ శ్రేణి 885.

ఎం. ఏ. [ప్రీవియస్]

సోషియాలజీ 215 216 217 218 220 221 222 223 224 225 226 227 228 232 236 237.

ఎం ఏ. [ఫైనల్]

సోషియాలజీ ద్వితీయ శ్రేణి 888 890 891 892 893.

తృతీయ శ్రేణి 889 894 895.

ఎం. ఏ. [ప్రీవియస్.]

మతం, సంస్కృతి 285 286.

ఎం. ఏ. [ఫైనల్]

మతం, సంస్కృతి ప్రథమ శ్రేణి 416,

ద్వితీయ శ్రేణి 415.

ఇరిగేషన్, పవర్ ఇంజనీర్ల అఖిల భారత సర్వీసు

ఏర్పాటు విషయమై ఎట్టి నిర్ణయమూ గైకొనలేదనిపాటిల్

కొత్తఢిల్లీ, మే 28

విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడు లోకసభలో శ్రీ ఎల్. ఎస్. మిశ్రా అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ అఖిలభారత ఇరిగేషన్, పవర్ ఇంజనీర్ల సర్వీసును ఏర్పాటుచేసే ప్రతిపాదనపై యింకా ఎట్టి నిర్ణయమూ గైకొనలేదన్నారు.

ఈ సమస్యపై రాష్ట్రప్రభుత్వాలకు అభిప్రాయభేదాలున్నవని ఆయన అన్నారు. కొందరు ఈ ప్రతిపాదనను బలపరిచారు. కొందరు ఏ అభిప్రాయాన్ని వ్యక్తపరచలేదు.

బళ్ళారి విషయమై ఉభయ ప్రభుత్వాలమధ్య ఒప్పందం

జిల్లాబోర్డు ఆంధ్ర టీచర్లకై రు. 2.6 లక్షల్ని యివ్వడానికి మైసూరు ప్రభుత్వ అంగీకారం

హైద్రాబాద్, మే 29

బళ్ళారి జిల్లాబోర్డు ఆస్తుల పంపిణీ విషయమై ఆంధ్ర, మైసూరు ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరినట్లు స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులకు తెలియజేశారు.

ఈ సందర్భంలో యిటీవల బెంగుళూరు వెళ్ళి మైసూరు మంత్రులతో చర్చలు జరిపి వచ్చిన శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు విలేఖరులతో ముచ్చటిస్తూ అన్ని అంశాలపైనా ఒప్పందం కుదిరిందనీ, వివరాల్ని రూపొందించ వలసి ఉన్నదనీ ఆయనన్నారు.

1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు మూడు తాలూకాలు బళ్ళారి జిల్లానుండి విడదీయబడి ఆంధ్రలో చేర్చబడటం వలన ఈ సమస్య ఉత్పన్నమయింది.

బళ్ళారి జిల్లాబోర్డు నిధులనుండి ఆదోని, రాయదుర్గ, ఆలూరు తాలూకాలలోని రిటైర్డు టీచర్ల ప్రావిడెంటు నిధికై రు. 2,60,000 లను ఆంధ్ర ప్రదేశ్‌కు క్రెడిట్ చేయాలని ఆమోదించబడింది.

అవి భక్త మద్రాసు ప్రభుత్వం కరువు కాలంలో రాయదుర్గ తాలూకాలో ఖర్చుచేయడానికి బళ్ళారి జిల్లాబోర్డుకు 1 లక్ష రూపాయి లిచ్చినదని ఆయనన్నారు. ఈ మొత్తం రాయదుర్గకు యివ్వబడాలని తాను మైసూరు ప్రభుత్వాన్ని కోరానన్నారు. (యు. పి. ఐ.)

భూదానోద్యమ లక్ష్యం

రాజమండ్రిలో జయప్రకాశ్ నారాయణ వివరణ

రాజమండ్రి, మే 29

భూస్వాములనుండి భూములను ధనికులనుండి డబ్బును తీసుకొని వానిని బీదలకు పంచిపెట్టడమే భూదానోద్యమ లక్ష్యమని సాధారణంగా ప్రజలు తలచినట్లేదు. కాని ఇది ఉద్యమంలో ఒక అంశంమాత్రమే, ఉద్యమ ఆశయం ఇంకకన్నా ఉదాత్తమైనది. భూదానోద్యమం వర్గ రహిత సమాజాన్ని సిద్ధాంత మానవానిని సృష్టించి ప్రజలు ఎప్పుడూ సంఘ క్షేమాన్ని సఫలం చేయడానికి లక్ష్యంలోనుండాలని రాజమండ్రిలో మున్న సాయంత్రం బహిరంగసభలో మాట్లాడుతూ జయప్రకాశ్ నారాయణ అన్నారు.

ప్రతిగ్రామంలోనూ ప్రజలు ... వట్టిస్థమైనప్పటికి ... యాన్ని పంచిపెట్టడం ... శాసనాలయినా ప్రజల ప్రవర్తనను మార్చలేవు. వాటికన్నా ప్రజల ... ముఖ్యంలని తెలిపారు వీరు.

మరణ శిక్ష రద్దు

హైదరాబాద్, మే 26

ఒక హత్య కేసులో వేములవాడ ప్రాంతానికి చెందిన హన్మప్పోచిగాకు కరీంనగర్ సెషన్స్ జడ్జి విధించిన మరణదండనను జస్టిస్ ఎన్. కోమరయ్య జస్టిస్ పి. సత్యనారాయణ రాజు గారలతో కూడుకొన్న హైకోర్టు అపీలు బెంచిరద్దు చేసినది.

ప్రజా స్వామ్య సోషలిజం హిందూ మహాసభ ధ్యేయం

శ్రీ వి. జి. దేశ్‌పాండే స్పష్టీకరణ

బొంబాయి, మే 29

హిందూ మహాసభ కార్యవర్గం మే 13, 14 తేదీలలో సమావేశమై ఆమోదించిన తీర్మానం ప్రజా స్వామ్య సోషలిజంపై హిందూ మహాసభ విశ్వాసాన్ని స్పష్టపరుస్తున్నదని అఖిల భారత హిందూ మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. జి. దేశ్‌పాండే నేడిక్కడ విలేఖరుల సమావేశంలో పేర్కొన్నారు.

మహాసభ అనుసరించబోయే సోషలిస్టు కార్యక్రమ వివరాల్ని రూపొందించడానికై మహాసభ ఒక ఉప సంఘాన్ని నియమించినది.

ప్రజా స్వామ్య పద్ధతుల ద్వారా సమాజంలో ఆర్థిక విప్లవాన్ని తేవాలని మహాసభ సంకల్పిస్తున్నదని ఆయనన్నారు. మహాసభ తీర్మానంలోని "హిందూ సోషలిజం" అంటే ఎట్టి సంకుచిత భావాన్ని కలిగిలేదనని ఆయనన్నారు.

ఢిల్లీలో అంతర్జాతీయ విమానాశ్రయం

ఇంకా అంతిమ నిర్ణయం గైకొనబడలేదని కబీర్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 29

రవాణాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ రాజ్యసభలో నేడు జవాబిస్తూ ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ... ప్రదేశమై అంతిమ ... గైకొనలేదన్నారు.

పాలం ... లిరిగి తెరవబడిన ... భారతీయ చౌకలు అందు ... కానిస్తున్నవని శ్రీ కబీర్ ... ప్రశ్నకు జవాబిస్తూ తెలియ ... ఇతర దేశాల చౌకలను విధించ ... సరతులే వీటికి విధింపబడుచున్నవని ఆయనన్నారు.

"సహకార ప్రాతిపదికపై అధిక ఉత్పత్తి ఇందుకు మూలం"

సోషలిజాన్నయినా మానవత్వపువిలువలను దృష్టిలోఉంచుకొని సాధించుటే ఇండియా పద్ధతిఅని ప్రధానినెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, మే 29

"భారత దేశంలో సాధించబడే సామ్యవాదం సొంత ఫక్కీలోనే ఉంటుంది, గొంతులు కోసిగాని, రాళ్లు రువ్విగాని, నినాదాలు చేసిగాని సామ్యవాదం సాధించే విధానాలతో మనకు ఏమీ సంబంధం ఉండదు." అని యీ వేళ ఎ. ఐ. సి. సి. ఏర్పాటు చేసిన శాసనసభ్యురాండ్ర గోష్ఠి సమావేశంలో ప్రధాని నెహ్రూ అన్నారు.

"సామ్యవాదం అనుకున్న క్షణంలోనే స్థాపించబడజాలదు. దేశంలోని జనసామాన్యం, మేధావివర్గం అంతా సామ్యవాదాన్ని ఆహ్వానించుకోడానికి సంసిద్ధంగా ఉండాలి. అందుకు అనుకూలమైన తయ్యారీజరగాలి. ఒకరకపు శిక్షణకూడా అవసరం" అని ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు.

సహకార ప్రాతిపదిక

క్యాపిటలిస్టువ్యవస్థలో పరాయివారిని దోచుకోడమే పద్ధతి. సామ్యవాద వ్యవస్థ యిందుకు పూర్తి వ్యతిరేకం, సామ్యవాదం పూర్తిగాసహకారంమీద ఆధారపడి ఉంటుంది. మన దేశంలో యీ సహకార వాతావరణాన్ని సృష్టించాలి. అంటే మన జీవన దృక్పథంలోను, జీవిత రంగాల్లోనూ గొప్ప మార్పును తేవాలన్నమాటఅనినెహ్రూ విపులపరిచారు.

సహకార విధానం ప్రతిరంగాలన్నా ప్రజాస్వామ్య పద్ధతుల ... నిరంకుశవిధానంద్వారా కాదనీ సామ్యవాద సాధనకు కూడా మానవత్వపు విలువలను దృష్టిలో ఉంచుకొని కృషి చేయాలనీ కాబట్టి సమాజ వ్యవహారాన్ని మార్చడంలోకూడా తప్పుదారి తొక్కితే ఫలితాలు మనకు ప్రయోజనకారిగా ఉండవనీ నెహ్రూ హెచ్చరించారు

సోషలిజమంటే ఏమిటి?

ప్రధాని నెహ్రూ భారత దేశం సాధించ దలుస్తున్న సామ్యవాదాన్ని వివరిస్తూ ఇలా చెప్పారు.

"స్థూలంగా ఆలోచిస్తే సామ్యవాదమంటే ఘోరంగా కనిపించే వ్యత్యాసాలు తొలగించడం, అందరికీ సమానావకాశాలు కల్పించడం, సమగ్ర సర్వతోముఖ వైభవాన్ని ఆశించడం. దీనికి ఐశ్వర్యపు పంపకం మూలం. కాని ఇందుకు తగినంత ఐశ్వర్యం దేశములో లేదు. చాలమంది వ్యవసాయం మీద, ఫ్యాక్టరీల్లో పనులమీద ఆధారపడి ఉన్నారు. వీటిద్వారా తగినంత ఉత్పత్తి జరగడంలేదు. అందువల్ల దారిద్ర్యాన్ని పంచిపెట్టడం మన ఆశయం కాదు.

ముందు అధికోత్పత్తి, తర్వాత పంపకం

కాబట్టి సామ్యవాద సాధనకు ముందు అధికోత్పత్తి కావాలి, ఆ తర్వాత నేపంపకం, క్యాపిటలిస్టువ్యవస్థగాని, సోషలిస్టు వ్యవస్థగాని. సర్వోదయ వ్యవస్థకాని ముఖ్యావసరం అధికోత్పత్తిద్వారా ఐశ్వర్యాన్ని అధికం చేయడం. ఇక్కడొక ఫ్యాక్టరీ ఉంది, అక్కడో భూమి ఉంది, పంచుమంటారు. అందువల్ల లాభం ఉంటుందా? ఈపంపిణీవల్ల ఉత్పత్తి దెబ్బతింటుంది. మళ్లీ ఉత్పత్తి కోలుకోవాలంటే నాగ్గి యిదేండ్లు పడుతుంది. అందుమూలాన యీనాడు కావలసింది అధికంగా వస్తూత్పత్తి, అధికంగా వస్త్రోత్పత్తి, ఎక్కువ ఇండ్లు నిర్మించాలి, ప్రజలకు అధిక సౌకర్యాలు కూర్చాలి.

త్యాగం అవసరం

ఇదంతా సాధించాలంటే కోట్లాది రూపాయలు ఖర్చుచేసి ... ప్రాజెక్టులు చేపట్టాలి. అవసరమైతే ఇందుకు రెండు ముద్దలు తక్కువ తినియైనా పన్ను చేయార్చి పనులు నిర్వహించాలి, త్యాగం ఊరకపోదు, వంద రెట్లు లాభించి తిరిగివస్తుంది.

రూపాయి విలువ తగ్గదు

ఎక్కువ పన్నులు భరించాలని ప్రభుత్వం అంటుంది. ఇందువల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందనీ రూపాయి విలువ తగ్గుతుందనీ కొందరు గోలుశక్తి తగ్గుతుందనీ ఏమార్చిస్తున్నారు. కాదు, త్యాగం కొంత అవసరమే. అయినా ఉత్పత్తి అధికంగా సాగితే రూపాయి విలువ తగ్గదు."

పాత్యప్రణాళికల్లో వీరేశలింగం కృతులు

విద్యాశాఖచూపుతున్న నిర్లక్ష్యంపట్ల రాజమండ్రి వర్ధంతిసభలో విమర్శ

రాజమండ్రి, మే 29

రాజమహేంద్రవరంలో నిన్న సాయంత్రం నవ్యాంధ్ర వాఙ్మయ నిర్మాత కందుకూరి వీరేశలింగం పంతులు 38 వ వర్ధంత్యుత్సవం సందర్భముగా గొప్ప బహిరంగ సభ జరిగింది. రాజమండ్రిలోని వీరేశలింగం విద్యాశాఖరణాలయంలో ఆయన ఆత్మశాంతికి ఉదయం ప్రార్థనలు జరుపబడ్డాయి.

నిన్నటి సభలో పలువురు వీరేశలింగంగారి సాంఘిక సేవను సంస్కర్తృత్వ కృషిని ప్రశంసిస్తూ మాట్లాడారు. మహిళలు కూడా సభలో ఉపన్యసించారు. మహిళల అభ్యున్నతికై ఆయన చేసిన సేవను ఉగ్గడించారు.

ఆంధ్రలో హైస్కూలు తరగతులకు వీరేశలింగం పంతులుగారి గ్రంథాలను లేదా గ్రంథ భాగాలను పాఠ్య ప్రణాళికలలో చేర్చకపోతున్నందుకు ప్రభుత్వప్లీడర్ స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఎం. శివరామకృష్ణయ్య తమ ఉపన్యాసంలో విద్యాశాఖ అధికారులను విమర్శించారు. వీరేశలింగంగారి ఆత్మకథ సంగ్రహం పరంపరా ప్రచురించాలనికూడా ఆయనసూచించారు. దాన్ని ఇంగ్లీషు, హిందీ భాషల్లోకి కూడా అనువాదం చేయాలని ఆయన అన్నారు.

సంస్కరణలకు సాహిత్యాన్ని వినియోగించిన మహీయుడు

కరీంనగర్ జిల్లా వేములవాడలో "అభ్యుదయ సంఘం" పక్షాన ప్రముఖాంధ్ర సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం వర్ధంతి జరుపబడింది. ఉపన్యాస పోటీలలో శ్రీ వెంకటలక్ష్మి ప్రథమబహుమానం, పరమానందం ద్వితీయ బహుమానం నిర్ణయించ బడింది. తరువాత కందుకూరిని గురించి ఉపన్యాసములు జరిగెను. శ్రీ వెంకటలక్ష్మి వీరేశలింగంగారి సాహిత్యాన్ని పొగడుతూ, వారి సంస్కరణలను దాపరిస్తూ ప్రసంగించారు. శ్రీ కొక్కుల చంద్రమౌళి "మా ... ఈ రోజు ... వర్ధంతి చేసుకుంటున్నామంటే ... కేవలం నాటకాలు వేసుకొని వినోదించడంకోసం కాదు, ఉపన్యాసాలిచ్చి తమ ధోరణులను చూపించడంకోసం కాదన్నారు. వీరేశలింగం గారి ఆశయముల ఆచరణే నేటి యువకులంతా చేయవలసిందన్నారు. వీరేశలింగంగారు సాహిత్యాన్ని తన సంస్కరణలకు అండగా తీసికొని కార్యక్షేత్రమాన్ని కొనసాగించారన్నారు. తరువాత "డి. సి." గారు వాచకాలను వ్రాసికందుకూరిగారు ఉపాధ్యాయులకెంతో మేలుచేశారన్నారు. చివరికి శ్రీ మురమళ్ళ వీరేశలింగంగారి తత్వమును గురించి వివరించారు, వారి ఆశయాలన్నీ ఖూనీ చేయబడి ఆకారంమాత్రం ఆచారాల రూపంలో మిగిలిందన్నారు. "నటేశ" గారి కవితాగానం జరిగింది. మధు మృత్యుంజయం యీ సభకు అధ్యక్షత వహించారు. రాత్రికి వినోద ప్రదర్శనలు జరిగినవి.

కాశ్మీర్‌కు యాత్రికులు

గతసంవత్సరంకంటె ఈసంవత్సరం ఎక్కువ మంది వచ్చినవైనం

శ్రీనగర్, మే 29

18,461 మంది యాత్రికులు ఈనెల వత్సరం మే 20 వరకూ కాశ్మీర్‌లో పర్యటించారు. గత సంవత్సరం ఈసమయంలో 13,149 మాత్రమే పర్యటించారు.

ఇటీవల కొద్దిరోజులుగా యాత్రికుల రాక చాలా ఎక్కువయింది. ప్రస్తుతం సుమారు 7 వేలమంది యాత్రికులు కాశ్మీర్‌లోయలో విహరిస్తున్నారు. అయితే కొద్దిరోజులలో ఈ సంఖ్య చాలా పెరిగింది.

అరు విదేశీ యాత్రికులజట్టులుగాక 70 భారత యాత్రికుల జట్టులు కూడా యింతవరకూ కాశ్మీర్‌లో పర్యటించినవి.

[illegible] 11, [illegible] వేలమంది [illegible]

గాలిదుమారంవల్ల నష్టాలు

భద్రాచలం, మే 29

భద్రాచలం దానిపరిసర ప్రాంతాలలో మొన్న సాయంత్రం పెద్దగాలిదుమారం అరగంటపాటు వీయడమ వల్ల కూనవరము వెంకటాపురం ప్రాంతాలలో చాలా చెట్లు కూలిపడ్డాయి, ఇండ్లకప్పులు ఎగిరిపోయాయి.

విదేశాలలో వృత్తివిద్యల శిక్షణ

ఉపాధ్యాయులకు మూడవ కోర్సు

హైదరాబాదు మే 29

ఎనిమిదిమంది భారతీయులను వృత్తి విద్యలలో ఉపాధ్యాయ శిక్షణయిచ్చే మూడవకోర్సులోచేర్చు నిమిత్తం శిక్షణయిచ్చుటకై లండన్‌లోని నేషనల్ ఫిట్‌మన్ అండ్ సన్స్ లిమిటెడ్‌వారు సంసిద్ధత తెలియజేశారు. ఈ కోర్సు, లండన్‌లోని ఫిట్‌మన్స్ కేంద్ర కళాశాలలో నిర్వహింపబడుతుంది. 1957 సెప్టెంబరు ప్రాంతంలో ప్రారంభమై 1958 జూన్ నాటికి శిక్షణపూర్తి అవుతుంది.

ఈ కోర్సు ప్రధానంగా సెకండరీ దశలోని వృత్తి విద్యల ఉపాధ్యాయుల కొరకై ఉద్దేశింపబడింది. మూడు దశలలో యీ శిక్షణ తరగతులు నిర్వహింపబడుతవి.

అభ్యర్థులకు ఈ క్రింది అర్హతలు వుండాలి.

1 కామర్స్‌లో కనీసం రెండవ తరగతి బి. ఎ డిగ్రీ 2. ఆమోదింపబడిన ఏదైనా సంస్థలో కనీసం రెండేళ్ళ కామర్సు విషయాల బోధనానుభవం. 3 షార్టుహాండ్, టైప్‌రైటింగుల ప్రాథమిక విజ్ఞానం అకౌంటెన్సీని గురించి కొంత విజ్ఞానం.

సైకాలజీగానీ లేక విద్యా వ్యవహారాల సిద్ధాంత పరిజ్ఞానం గానీ వారికి ప్రాధాన్యము. 1957జూన్ 15 నాటికి అభ్యర్థులు 31 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వుండాలి ఎన్నుకోబడిన అభ్యర్థి ఇండియా ప్రభుత్వానికి బాండువ్రాసి ఇవ్వాలి.

ఆర్థిక వ్యవహారాలు:- ఈ శిక్షణలో బోధన పుస్తకాలు, స్టేషనరీలను ఫిట్‌మన్ కంపెనీ వారే ఉచితంగా యిస్తారు రానుపోనుఖర్చులతో సహా యితర ఖర్చులన్నీ అభ్యర్థులు గానీ, వారిని శిక్షణకు పంపినవారు గానీ భరించుకోవాలి. ఎన్నికయిన ప్రతి అభ్యర్థి తన ప్రయాణఖర్చులు, జరుగుబాటు ఖర్చులకుగానుఒక గ్యారంటీ వ్రాసి ఇవ్వాలి- ప్రతి దరఖాస్తుతో పాటు అయిదు రూపాయల కాగితం చేసిన పోస్టల్ ఆర్డర్ పంపాలి. సెమ్యూలు తరగతులు, కాలేజులు కొనుకబడిన వర్గాల వారైతే, ఆ తరగతులకు చెందినవారమని సూచించే సర్టిఫికెట్ జతపరచి, రు. 1,25 పోస్టల్ ఆర్డరు పంపితే చాలు. ఈ పోస్టల్ ఆర్డరు న్యూఢిల్లీలోని ఇండియా ప్రభుత్వ విద్య, శాస్త్రీయపరిశోధన మంత్రిత్వ శాఖ పేరుతో పంపాలి.

ఇతర వివరాలు, హయిదరాబాదు చాపల్‌రోడ్- 1 లోగల ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖా డైరెక్టర్ వద్దనుండిగానీ, కర్నూలులోని విద్యాశాఖా డైరెక్టరు వద్ద నుండి గానీ పొందవచ్చును-

హబ్‌డబ్

TRADE MARK

పిల్లల సర్వోత్తమ నివారిణి

సీసా: 0-6-0

దేశీ దవాఖాన

ఫోన్: 4981.

మోజంజాహీ మార్కెట్, హైదరాబాద్-1





నారంభిస్తాం... 1957 మే 30 గురువారం ... (9 3 1879)

హనుమజ్జయంతి నం... జ్యేష్ఠ శు విదియ ... 7 28 ... 3 24 మొ 4-35 వరకు. కల్కి-జయంతి బుద్ధజయంతి

సోమవదదినం.

1957 మే 31 శుక్రవారం(10 3 1879)

ధర్మ సూత్రత్రయం

మాణిక్యవాచకర్ నుడివిన సూత్రత్రయం ధర్మాచరణకు చాల ముఖ్యమైనది. ప్రథమ సూత్రం: అజ్ఞానంమీద దాడి వెడలుము. రెండవది లోకములో యింకో వస్తువు లేదు. నా రూపమే ఆ రూపము. మూడవది నేను నా అనే శబ్దాలకు బదులు మనము మన అనే శబ్దాలను వాడండి. వాస్తవమైన ధర్మం యొక్క రూపం యిదే గదా!

— వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1 57 మే 30

గురువారము

కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గము

అఖిల భారత కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గము క్రొత్త ఢిల్లీలో రెండు రోజుల పాటు సమావేశమై కాంగ్రెసును పటిష్టము చేయుటకు కావలసిన ప్రణాళికనుగూర్చి చర్చించినది. జూన్ మొదటి వారమున అఖిల భారత కాంగ్రెసు సంఘ సమావేశము క్రొత్త ఢిల్లీలో జరుగనున్నది. అందుచేత యీ సమస్య మరింత ప్రాధాన్యత వహించుచున్నది. కాంగ్రెసు పునరుజ్జీవనమును గూర్చి ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందజేయుటకు ఒక ఉప సంఘముకూడ నియమింప బడినది. ఈ ఉపసంఘము వారి ప్రణాళిక అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశములో ప్రవేశ పెట్ట బడగలదు. అందుచేత అఖిల భారత కాంగ్రెసు సంఘ సభ్యులు యీ సమస్యను గూర్చి స్థానిక పరిస్థితులు గమనించి, ఆలోచించుకొనుట అవసరము.

అఖిల భారత కాంగ్రెసు సంఘము నియమించిన ఉప సంఘముయొక్క ప్రణాళిక వివరాలు యేమిటో యిప్పుడే చెప్పుటకు వీలులేదు. అయినప్పటికినీ కార్యనిర్వాహక వర్గము వారి చర్చల ధోరణి ఆ ప్రణాళిక స్వరూపమునుగూర్చి ఊహించుటకు కొంత అవకాశము కలుగజేయుచున్నది. కాంగ్రెసు సంస్థల యెన్నికలను గూర్చి యీ ప్రణాళికలో స్పష్టమైన సూచనలు చేయబడగలవని కార్యనిర్వాహక వర్గ చర్చల ధోరణి వెల్లడిచేయుచున్నది. ప్రస్తుత యెన్నికల పద్ధతిలో వ్యయప్రయాసలు యెక్కువగా నున్నవి. ఇంచుమించుగా సాధారణ యెన్నికల స్థాయిలో కాంగ్రెసు సంస్థ తన యెన్నికల కొరకు యేర్పాటులు చేయవలసి వచ్చుచున్నది. ఇది సంస్థపైన చాల గొప్ప భారము. అందుచేత సంస్థ యెన్నికలలో వ్యయప్రయాసలు తగ్గించి, సులభ పద్ధతిని ప్రవేశపెట్టవలసిన అవశ్యకత స్పష్టమగుచున్నది. పరోక్ష పు... ఆలోచించినట్లు తెలుపుచున్నవి. ఈ విషయమై ఉపసంఘము యేమి సూచనలు చేయగలదో చూడవలసి యున్నది.

కాంగ్రెసునాయకులకు వారిని అనుసరించువారికి మధ్య అడ్డాలలో, కార్యక్రమాలలో సమైక్యత కలుగజేయుటకు చురుకుగా పనిజేయు ప్రాతిపదికపై నూతనశక్తులను సంస్థలో ప్రవేశపెట్టవలెనని కాంగ్రెసుఅధ్యక్షులు అభిప్రాయ పడినట్లు తెలియుచున్నది. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత అధికారము కాంగ్రెసు హస్తగతమైన తరువాత కొన్ని అభివృద్ధినిరోధక అవాంఛనీయ శక్తులు కాంగ్రెసులో ప్రవేశించి అసంతృప్తిని ప్రజలలో వ్యాపింపజేసినవి. ఈ సత్యము కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గము గమనించినట్లు తెలియుచున్నది. ఉత్పత్తి కార్యక్రమాలలోను, అభివృద్ధి కార్యక్రమాలలోను పాల్గొనుచున్న కార్యకర్తలనుండి క్రొత్తవారిని సమీకరించ వలెననియు సాంఘిక చైతన్యముకలిగిన మేధావంతులు సాంస్కృతిక రంగములో పనిజేయు కార్యకర్తలు ప్రజల భావ సమైక్యతకు కృషిజేయుచున్న కార్యకర్తలు మొదలైన వారిని కాంగ్రెసులో ప్రవేశింపజేసి కాంగ్రెసును బలపరచుటకు కృషి చేయవలెననియు కార్యనిర్వాహకవర్గము అభిప్రాయ పడినట్లు తెలియుచున్నది. ఈ అభిప్రాయము సమంజసమైనది. ఉపసంఘమువారు యీ అభిప్రాయాలను అన్నింటిని దృష్టిలోనుంచుకొని సూచనలు చేయగలరని ఆశింప వచ్చును. ఈ సూచనలప్రకారము నియమావళి సవరణకుకూడ అవకాశము కలదని భావింప బడుచున్నది.

భూసంస్కరణలను గూర్చియు పరిపాలనాయంత్రములోని అవినీతి, లంచగొండితనము, మొదలైన అంశాలను గూర్చియు కార్యనిర్వాహక వర్గము చర్చించినట్లు తెలియుచున్నది. ఉపసంఘమువారి సూచనలకు యీ చర్చలు అన్నియును ముఖ్య ప్రాతిపదికలుగా నుండగలవు. ఈ నాడు కాంగ్రెసులో నూతన చైతన్యము నవశక్తిని కలుగజేసి, సంస్థను పునరుజ్జీవనము గావింపవలసిన అవశ్యకతకలదు. ఈ విషయమై ఉపసంఘమువారుచేయు సూచనలను అఖిల భారత కాంగ్రెసు సంఘము పరిశీలించి తుది నిర్ణయాలు గావించవలసి యున్నది.

— —

నేషనల్ సేవింగ్స్ పథకం

ఉద్యమ కార్యకర్తల వార్షిక సమావేశం

హైదరాబాదు, మే 29

ఆంధ్రప్రదేశ్ నేషనల్ సేవింగ్స్ ఉద్యమ కార్యకర్తల వార్షిక సమావేశం హైదరాబాదులోని ప్రాంతీయ నేషనల్ సేవింగ్స్ అధికారి కార్యాలయంలో 1957 మే 27వ తేదీ ఉదయం 8 గం॥ లకు ప్రారంభమైంది.

రెవెన్యూబోర్డు రెండవ సభ్యుడు శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఐ-సి-యస్- గారు సమావేశాన్ని ప్రారంభించారు. ఆయన తన ప్రారంభోపన్యాసంలో, ఆంధ్రలో యీ పథకాన్ని అమలు పరచే సందర్భంలో సంభవించిన వివిధ రకాలలాభాలను గురించి, వాటి నివారణోపాయాలను గురించి ముచ్చటించారు- జిల్లా స్థాయిలో అధికారులతో సత్సంబంధాలను ఏర్పరచుకొని ఆంధ్ర ప్రభుత్వానికి నిర్ణీతమైన లక్ష్యాన్ని సాధించడంలో వారి పూర్తి సహకారాన్ని పొందుటలో అసిస్టెంటు నేషనల్ సేవింగ్స్ అధికార్లు, జిల్లా ఆర్గనైజర్లు ఏ విధంగా కృషిచేయాలో సోదాహరణ పూర్వకంగా శ్రీసుబ్రహ్మణ్యంగారు వివరించారు.

ద్వితీయ ప్రణాళికా కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో వసూళ్ళను అధికం చేసేఉద్దేశంతో ఎజెండాలోని వివిధ విషయాలు సమావేశంలో చర్చింపబడినవి.

ఆంధ్రజిల్లాలలో శ్రీజయప్రకాశ్ పర్యటన

సర్వోదయ సమాజ స్థాపనకై వివరణ

తిరుపతి, మే 29

ఆంధ్ర ప్రాంతంలో 19 రోజులు పర్యటించుటకు గాను ప్రముఖ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ కాలడిలో జరిగిన సర్వోదయ సమ్మేళనం తరువాత 14వ తేదీన చిత్తూరుచేరుకున్నారు. కాలడి నుండి శ్రీ జయప్రకాశ్ పంట వారి సతీమణి ప్రభావతీదేవి, ఆంధ్రలో వినోబా పతినిధి శ్రీ ప్రభాకర్‌జీ శ్రీ లవణం, కుమారి సుధ కూడా వచ్చారు. వీరందరూ శ్రీజయప్రకాశ్ పంట ఆంధ్రయాత్రలో ఉండగలరు. 14వ తేదీ ఉదయం కాల్వపల్లి స్టేషన్ వద్ద చిత్తూరు శాసనసభ సభ్యులు శ్రీ దంగలాయ నాయుడు, శ్రీ రాజగోపాల నాయుడు, చిత్తూరు భూదాన కార్యకర్త శ్రీ వి. రామారావు, మాజీ శాసనసభ్యులు శ్రీ వి-కృష్ణమూర్తి రావు తదితరులు శ్రీ జయప్రకాశ్‌కు వారి బృందానికి స్వాగతమిచ్చి చిత్తూరు తీసుకువెళ్ళారు.

చిత్తూరుచేరగానే శ్రీజయప్రకాశ్ హిందీ ప్రేమీ మండలిలో ప్రసంగిస్తూ గాంధీజీ దేశానికినమర్పించిన నిర్మాణ కార్యక్రమం సమగ్రమైనదనీ, కనుక దానిలోని ఏ అంశాన్ని ఆదరించే వారైనాసరే మిగిలిన అన్ని అంశాలనుకూడా అనుసరించ వలెననీ ఆవిధంగా హిందీ ప్రచారకులు ప్రధానంగా హిందీ ప్రచారం చేస్తున్నప్పటికీ, ఖద్దరుధారణ, అస్పృశ్యతా నివారణవంటి కార్యక్రమాలనే కాక ఆర్థిక సమానత్వ సాధనకై సాగుతున్న కార్యక్రమములను కూడ అనుసరించ వలెననిఅన్నారు- సర్వోదయ లక్ష్యసాధనకై గాంధీజీ చూపిన నిర్మాణ కార్యక్రమం స్వరాజ్యానంతరం భూదానోద్యమంగా రూపొందిందని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

మధ్యాహ్నం కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ భూదానోద్యమంలో యింతవరకూ వ్యక్తుల నుండి అంశికంగా దానాలు గ్రహించి పేదలకు పంచు కార్యక్రమం ప్రాధాన్యమువహించి యుండెనని ఆ కార్యక్రమం గురించి యితరులకు ఎన్నో అనుమానాలు, అభిప్రాయ భేదాలు ఉన్నవనీ, కాని గ్రామదానం అభివృద్ధిచెంద దేశంలో 2,500 గ్రామదానాలు లభించగా యిప్పుడు దాదాపు అందరు గ్రామదాన కార్యక్రమాన్ని ఆమోదించారనీ అందుచేతనే కాలడి సమ్మేళనంలో ఇకనుంచీ భూదాన పేరగ్రహణకు ప్రాముఖ్యము ఇవ్వకుండా గ్రామదానమునకు గ్రామరాజ్య నిర్మాణమునకు కార్యకర్తలు ప్రాముఖ్యము ఇవ్వవలెనని నిశ్చయించబడినదని శ్రీజయప్రకాశ్ అన్నారు ప్రశ్నలకు సమాధానం చెబుతూ, శ్రీ జయప్రకాశ్ ఇలా అన్నారు: "మన దేశంలో మూడు పెద్ద రాజకీయ పార్టీలు- కాంగ్రెసు, కమ్యూనిస్టు, పి-యస్-పి- ఉన్నాయి ఈ మూడు సోషలిజంపై నమ్మకంకలిగి ఉన్నవి- సోషలిస్టు సమాజ స్థాపనకు అవిశ్రాంతి చేస్తున్నామంటున్నాయి- భారత దేశం వ్యావసాయిక దేశం- కనుక మన దేశంలో రాగల సోషలిజం వ్యావసాయిక సోషలిజం కావాలి- పారిశ్రామిక సోషలిజం మన దేశానికి పనికిరాదు వ్యావసాయిక సోషలిజమందు ప్రధాన ఉత్పత్తి సాధనమగు భూమి సంఘపరం కావాలి- భూమిని సంఘపరం చేయుటయందు గ్రామీకరణం, గ్రామదానం విధానమౌతాయి- ఆ పైన వ్యావసాయిక సోషలిస్టు రీతిని కొనసాగించుటకు గ్రామరాజ్యమును స్థాపించవలసియుంది- భూమిపై సమాజ యాజమాన్యమును నిలకొల్పుటకు నేడు తిగినంత ప్రజాభిప్రాయం ఏర్పడి శేదని ప్రతి ఒక్కరూ అంగీకరించవలసియుంది- కనుకనే ఏ పార్టీ అయినా భూమిపై సమాజ యాజమాన్యమునకు శాసనము చేయవలెనంటే భయపడుచున్నది.

"కాంగ్రెసు పి.యస్-పి. కమ్యూనిస్టుపార్టీలు భూమిపై సమాజ యాజమాన్యాన్ని చిత్తశుద్ధితో అంగీకరిస్తే వాటికి శాసనంలోనే నమ్మకం ఉన్నప్పటికీ సోషలిజం సాధనకు ప్రజాభిప్రాయాన్ని సమీకరించు గ్రామబాహాళ్యతతో వారు కలిసి పనిచేయాలి. శాసనంద్వారా భూసమస్య పరిష్కారం అసాధ్యం కాకపోతే, కష్టసాధ్యం- కాంగ్రెసు పదినంవత్సరాలబట్టి అధికారంలో ఉంది. దాని ప్రణాళికా సంఘం కొన్ని గరిష్ఠ పరిమితులను సూచించింది- రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయి. అయినా భూసమస్య పరిష్కారం కాలేదు. కేరళలో ముందు కాంగ్రెసు ప్రభుత్వం తరువాత పి-యస్-పి- ప్రభుత్వం, ఇప్పుడు కమ్యూనిస్టు ప్రభుత్వం ఉన్నది- అయినాసమస్య అట్లే ఉంది- కేరళ ప్రభుత్వ న్యాయశాఖా మంత్రి శ్రీ కృష్ణ అయ్యర్ కాలడి సర్వోదయ సమ్మేళనంలో మాట్లాడుతూ శాసనం ద్వారా మాత్రమే భూసమస్యను పరిష్కరించాలంటే అది అసంభవమని పేర్కొన్నారు- కనుక ప్రజాభిప్రాయాన్ని తయారుచేసి జన మానస పరివర్తనం ద్వారా కార్యసాధనకు పూనుకుంటే శాసనం తనకువస్తుంది. సోషలిస్టు సమాజ వ్యవస్థను ఏర్పరచాలనే వారందరూ ముఖ్యంగా పైమూడు పార్టీలూ కలిసి గ్రామదాన కార్యక్రమమందు కృషిచేస్తే త్వరలోనే విపరీతమైన మార్పులను చూడగలము"

అనంతరం శ్రీ జయప్రకాశ్, శ్రీమతిప్రభావతి, శ్రీయుతులు ప్రభాకర్‌జీ, రాటకొండ నరసింహారెడ్డి, లవణంగార్లు చిత్తూరుకు 17మైళ్ళదూరాన బరాల గ్రామంలో జరుగుతున్న భారత సేవక సమాజం శ్రీలక్ష్మణ శిబిరాన్ని దర్శించారు- దారిపొడుగునా ప్రజాసీకం శ్రీ జయప్రకాశ్‌కు ఘన స్వాగతమిచ్చారు- శిబిరంవద్ద శాసనసభ్యులు శ్రీ రాజగోపాల నాయుడుగారు స్వాగతమిచ్చారు.

సాయంత్రం చిత్తూరు పట్టణంలో జరిగిన బహిరంగసభలో పురపాలక సంఘంవారు శ్రీ జయప్రకాశ్‌కు పౌర సన్మానం జరిపారు. శ్రీ జయప్రకాశ్ ప్రసంగిస్తూ నేటి ఈ అణు యుగంలో హింస భారీఎత్తున జరుగుతుందనీ దానిని హింసాయుతంగా అరికట్టవలెనని రెండవ మార్గమున సర్వోదయ మే హింసను నిర్మూలించగలదని అన్నారు. హింసాయుత ప్రయత్నాలను రెండు భాగాలుగా విభజించవచ్చుననీ 1945లో నాగసాకీ, హిరోషిమాలపై అణు బాంబులు పడకపూర్వం వరకూగల మానవ చరిత్ర ఒక భాగమనీ 1945 నుండీ అణు ఆయుధాలు వచ్చినప్పటినుండీ రెండవ భాగమని చెప్పారు.

15వ తేదీ చిత్తూరునుండి బయలుదేరి శ్రీ జయప్రకాశ్ వారి బృందం మదనపల్లి చేరారు. వారిలో పుంగనూరులో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ మూడవ ప్రపంచ యుద్ధం రాకూడదంటే సర్వోదయోద్యమాన్ని బలపర్చాలన్నారు. మన దేశ విదేశాంగ విధానం తటస్థ విధానం కనుక యుద్ధం సంభవించినా మనకు భయం ఉండబోదనుకుంటే అది తప్పు అని పేర్కొన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఈ మూడు యుద్ధం సంభవిస్తే అది అణు యుద్ధం అవుతుంది. నేడు జరుగుతున్న అణు బాంబుల ప్రయోగాలవల్లనే ప్రపంచంలో వాతావరణం చెడిపోయి రకరకాల వ్యాధులను వ్యాపిస్తున్నాయని స్పష్టంగా కనబడుతున్నప్పుడు అణు బాంబుల యుద్ధమే సంభవిస్తే మనంతటస్థవిధానం అవలంబించామని మనకు ప్రమాదం కలగకుండా అవి తప్పిస్తాయా? కనుక సర్వోదయమో, సర్వనాశనమోగాని తటస్థ విధానం అంటూ లేదు."

కనుక ఈ సమస్యలన్నిటిలోనికి మూలంలోఉన్న నైతిక సమస్యను పరిష్కరించనిదే నేటి ప్రపంచ సమస్యలు పరిష్కారం కావనీ, ఆ నైతిక సమస్యను పరిష్కరించుటకే మానవులందరిలో భావ విప్లవాన్ని జీవిత విలువల్లో విప్లవాన్ని సాధించుటకే సర్వోదయోద్యమం అని పేర్కొన్నారు.

16, 17 తేదీలలో శ్రీ జయప్రకాశ్ వారి బృందం తిరుపతులలో బసచేశారు. 16వ తేదీన తిరుపతిలో దేవస్థానం వారిచే నడుపబడుచున్న వివిధ సంస్థలను దర్శించారు.

సాయంత్రం తిరుపతిలోని మేధావులు ఏర్పరచిన సెమినార్ (చర్చి)లో పాల్గొన్నారు. సర్వోదయతత్వమును సరిగా అర్థం చేసుకోకుండానే మేధావులు దీని యెడల విముఖత చూపుతున్నారనీ అది సరికాదనీ మేధావులు ఈతత్వాన్ని ఎక్కువగా అధ్యయనంచేసి నేటి ఈ మారుతున్న పరిస్థితుల్లో సర్వోదయమే ఏ విధంగా ఏకైక పరిష్కార మార్గమో గ్రహించాలని విజ్ఞప్తి చేశారు.

18వ తేదీ ఉదయం శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీమతిప్రభావతీదేవి శ్రీయుతులు ప్రభాకర్ జీ, లవణంగార్లు, కుమారి సుధ నెల్లూరు జిల్లాకు బయలుదేరి వెళ్ళారు చిత్తూరుజిల్లా భూదాన కార్యకర్తలు శ్రీయుతులు నూతి రాధాకృష్ణ, వి-శ్రీరామారావుగార్లు చిత్తూరు జిల్లా పి-యస్-పి నాయకులు శ్రీ రాటకొండ నరసింహారెడ్డి, కాంగ్రెసు శాసనసభ్యులు శ్రీ దంగలాయ నాయుడు శ్రీ జయప్రకాశ్ గారికి, వారిబృందానికి వీడ్కోలు ఇచ్చారు-

మద్రాసులో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధి

రాజ్యసభలో కర్మార్కర్ వివరణ

న్యూఢిల్లీ, మే 29

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి-పి కర్మార్కర్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ మద్రాసులో ఇన్‌ఫ్లుయెంజా వ్యాధివ్యాపకంవలన ఆందోళన పడవలసిందేమి లేదన్నారు.

అవధేశ్వర ప్రసాద్‌సింగ్‌ప్రశ్నకు జవాబిస్తూ సింగపూర్‌నుండి వచ్చిన ప్రయాణీకులు ఈ వ్యాధి వ్యాపకానికి తోడ్పడినారని చెప్పడానికి వీలు లేదనీ ప్రయాణీకులలో కొందరికి ఆ వ్యాధిఉన్నమాట నిజమేనని మంత్రి అన్నారు.

పనికిరాని జంతువులవధ నిషేధింపబడరాదు

ఆంధ్రముఖ్యమంత్రికి చర్మ వ్యాపారస్తుల సంఘ మెమొరాండం

హైదరాబాదు, మే 29

రాష్ట్రంలో గోవధ నిషేధించబడిన పక్షాన చర్మకారవృత్తిలోగల పెక్కుమంది నిరుద్యోగానికి గురి అవడం, పశుపాదరక్షల ఫాక్టరీలు మూతపడడం సంభవమనీ ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డికి అందజేసిన ఒక మెమొరాండంలో చర్మ వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు బాబీ మహమూద్ ఉమర్ నివేదించారు.

చర్మకారక వృత్తి ప్రధాన మైన కుటీర పరిశ్రమ. ఇది దాదాపు 40 వేల ప్రజలకు ఉద్యోగాన్ని చూపుతున్నది. స్వజనసాయానికి కనికరమను అన్న మనకి రాని పశువుల పోషణ ఒక సమస్యగా కూడా తయారవుతోంది. ఈ గ్రామం దొరకడం కష్టమయిన ఈ రోజులలో ఇట్టి పశువుల తన్నడం భారమును నిర్మూలించుటయే అని ఈ మెమొరాండంలో సూచించబడినది.

ఆంధ్ర, మద్రాసులలోని చర్మ పరిశ్రమలకు భారత ప్రభుత్వానికి విదేశీనాణెం రు. 20 నుండి 25కోట్ల వరకు లభిస్తున్నది. కంచరవర్గ కుటుంబాలకు విదేశీనాణెం చాలా అవసరము. అందువల్ల గోవధ నిషేధమునకై తీసుకొనబడే చర్య ఈ పశ్చిమ సమస్యల నన్నింటిని దృష్టిలో ఉంచుకొని తీసుకొనబడవలెను

ఈ మెమొరాండం ప్రతులు భారత ప్రధానికి, కేంద్రమంత్రులకు, భారత జాతీయ కాంగ్రెసు, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు, హైదరాబాదు మేయర్, మునిసిపల్ కమిషనర్, ఎం-ఎల్-ఎలు కార్పొరేటర్లకు పంపబడినది.

— —

హైదరాబాద్ లోని దక్కన్ ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్ కంపెనీ నిర్వాహకులకు అందులోని కార్మికులకూ 1954-55 సంవత్సరపు బోనసు విషయంలో వివాదం ఏర్పడినందున యీ వివాదం పారిశ్రామిక ట్రిబ్యునల్ వారికి పరిష్కారం నిమిత్తం నివేదింపబడింది

ఉభయ సభలకు రేషన్ల లభ్యీకరణ

ప్రతిపాదన సైద్ధాంతికంగా ఆమోదించబడిందని మంత్రి బ్రహ్మానందరెడ్డి

హైదరాబాద్, మే ...

హైదరాబాద్, సికింద్రాబాదు మునిసిపల్ కార్పొరేషన్ల రేషన్ల లభ్యీకరణ విషయం సైద్ధాంతికంగా ఆంగీకరించబడినదనీ అయితే ఆచరణలోకి తీసుకరావడానికి మరికొంత కాలం పడుతుందనీ స్థానిక స్వపరిపాలనా మంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి నేడు విలేకరులకు తెలిపారు.

ఈ లభ్యీకరణను బలవంతంగా నిర్బంధం ప్రభుత్వాధీనం కావనీ ఆయా మునిసిపల్ కార్పొరేషన్లు దానిని ఆమోదించేటట్లు చూచితే కనుక్కు విడువబడిందనీ అన్నారు.

లభ్యీకరణ కాలంలో ... కార్పొరేషన్లు తీర్మానాలు ... నవి. అట్టి లభ్యీకరణ పథకాన్ని ... సందర్భగా ... కార్పొరేటర్లు ... 2...

... 1950 ... 820 ... 20 ... 25 ... చార్లస్ పుఫర్ ...

రేపే సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

మన్మథుడంతోను, మనోవిజ్ఞానముతోను
మనస్సు నాకర్షించు కథ.
నిర్మానుష్యముగాను డికూడ నిరాశ ఎరగని
ఒక స్త్రీ యొక్క గాథ.

లిన్‌క్ ఫిలిమ్స్ వారి

'నయా జమానా'

తా॥ ప్రదీప్‌కుమార్ - గోప్ - బ్రిజ్ సహాయ్ - వీణ - లేబీనాజ్ - మాలాసిన్హా.
దర్శకత్వం. బేఖ్‌రాజ్ ఛత్రి.
సంగీతము: కనఘోష.

దిల్‌షాద్ హైదరాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు. 3-30, 6-30, 9-30 గం॥
దిల్‌షాద్ ప్రయివేటు లిమిటెడ్ రిలీజ్.

8 వ వారాంతర వారము

గురుదత్ వారి 'ప్యాస'

తారలు: గురుదత్, మాలాసిన్హా, కుక్కుకుమ్, సహూమూ, పహాడీబాబూమూ, జానీవాకర్.

జమ్‌ఝుడ్ హైదరాబాదు. అజంతా సికింద్రాబాదు.

మోహన్, కాంగారాజ్, న్యూమదన్, గుల్బర్గా.

(Truplx.) యూనిక్ పిక్చర్స్ విడుదల.

హైద్రాబాద్

31 మే, శుక్రవారం

411.0 మీటర్లు (730 కిలోసై)

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-00 తె-వా, 7-15 రామవరపు సుబ్బారావు: వీణ, 7-45 క-వా, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 వహీద్‌ఖాన్: సితార్, 8-45 రాధా జె. సుశీల: భజన్, గీత్, 9-00 వసంత సమాప్తి.

సా॥ 12-30 భక్తి గానం (రి), 40 సు-వా, 1-00 స్త్రీ సంసార్, 45 సితార్ (రి), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥, -530 రాధా జె సుశీల్ భజన్, గీత్, 5-45 హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 అమానుల్లాఖాన్: హిందూస్థానీ గాత్ర సంగీతం, 6-30 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ, 7-30 మధురమురళి అయ్యర్, టి-ఎస్ బంబు అయ్యర్, 9 00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సితార వీణ: ఎమ్. పెరిందేవి, 9-50 ఎస్. సి. పాన్వర్: తుమ్రీ, 10-00 వహీద్‌ఖాన్: సితార్, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసారవిశేషాలు, 6-40 భక్తిరంజని (ఎ-రి) 7 00 తె-వా 7-15 రామవరపు సుబ్బారావు : వీణ 7 45 గాంధీ చర్చ - భజనావళి 8 00 ఆం- వా 8-15 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 గీతమంజరి (రి) 1-30 గానసుధ (రి) 1-40 హిం-వా 1-50 తె-వా 2-00 క్లారినెట్ : నిలయ విద్వాంసుడు 2-30 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 పి చెంచురామయ్య: వేణువు 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మధురమురళి అయ్యర్ 8-00 ఆం-వా 9-15 హంపీ క్షేత్రం నాటిక 9-30 ఎమ్. పెరిందేవి : గీతావళి 9-50 వాద్యసంగీతం (రి) 10-00 వీణావంశకం (ఎ-రి) 10-30 ప్రసార సమాప్తి.

సికింద్రాబాదు పౌరుడు హైజినికరియా హైజి ఇ ఖ్రి హిమ్ ఏడాదికి 50 రూపాయల చొప్పున ఐదేండ్లవరకు సంపత్తిదానం చేయ నిర్ణయించుకున్నారు.

నేటి నవ్వులు తగ్గింపు

స్థానం: ఉండి . జూన్ ఉదయం 5 గంటలవరకు

హైద్రాబాద్, మే 29

దుర్గామహల్ పురావద్ద, అంటే మీర్ జుమ్లాచెరువువద్ద పబ్లిక్‌వర్క్స్ శాఖ వారు పంపులను కలిపే కార్యక్రమం తక్షణమే కొంత చేయవలసిన అవసరం వున్నందున, యీ క్రింది ప్రాంతాలలో 31-5-57 ఉదయం 9 గంటల నుండి 1-6 57 ఉదయం 5 గంటల వరకు నీటినష్టయి పూర్తిగా బంద్ చేయబడుతుంది.

ఆ ప్రాంతాల ప్రజలు ముందుగానే తమకు అవసరమైన నీటిని తగినంతగా నిలువచేసుకొని వుంచుకోవాలని కోరబడుతున్నారు.

1 సుల్తాన్‌షాహి, 2 హరిబావలి, 3 గౌలిపురా, 4 మొగల్‌పురా, 5 పంచమొహల్లారోడ్, 6- బీబీ బజార్, 7 కటామీర్ జాముల-చెరువు, 8- ఈడిబజారు, 9- రయల్‌బజార్, 10 కోట్లాఅలిజా; 11 మైదాన్‌ఖాన్ చౌక్, 12 ఎతబార్‌చౌక్, 13 దయాగ్‌బీగల్లీ, 14 పంజాషాలోడు, 15 కొత్తైచుర్వన్న, 16 అహబాకర్రార్ ఇంగ్, 17 కొత్తైబాయి రాని, 18 గచ్చిదపుర్రా, 19 ఇంబ్లిబాగ్, 20 రేగడర్‌యాకూత్‌పూరా, 21 బేరూజ్ యాకూత్‌పూరా, 22 టకాయ్ రోషందల్, 23 నాగబాలి; 24 బ్రాహ్మణ్‌వాడి, 25 మాదన్నపేట, 26 ఎడ్డగాకాదం, 27 చందలగూడ, 28 చావనినాడి అలీ బేగ్, 29 పాతమలకపేట, 30 హర్నగూడా, 31 దర్గా ఉజ్జలేషా, 32 చంపపేట, 33 సైదాబాదు, 34 సైదాబాదు హిత్తు క్యాంపు, 35 అక్బర్‌బాగ్, 36 మలకపేట బాల్తా సర్వేఖాన్, 37 కొచెకుతుబ్‌షాహి మసీదు, 38 టిగల్‌గూడ, 39 మసారాంబాగ్, 40 గడ్డిఅన్నారం; 41 దిల్‌సుఖ్‌నగర్ కాలనీ, నం. 1,2, 42 నుంకేశర్ బజార్, 43 సమానగర్ అలీమ్‌ఖాన్, 44 చందలగూడా జైలు.

కొందుర్గు జాతీయ విస్తరణ కేంద్రం

హైద్రాబాదు, మే 29

మహబూబ్‌నగర్ జిల్లా కొందుర్గులో కొత్తగా మంజూరైన జాతీయ విస్తరణ కేంద్రానికి 1957 జూన్ 10వ తేదీ ఉదయం 9-30 గంటలకు ప్లానింగ్, అభివృద్ధిశాఖా మాత్యులు శ్రీ వి-బి- రాజు ప్రారంభోత్సవం చేస్తారు.

లేఖావళి

బిచ్చగాళ్ళ సమస్య

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ చూచినా బిచ్చగాళ్ళు బెడద పెరిగి పోతున్నది- రైళ్ళదగ్గర నుండి, కాఫీ హోటళ్ళు సినిమా హాళ్ల వరకు ఎక్కడకు పోయినా వీళ్ళు ప్రత్యక్షమవుతున్నారు- కొన్నిచోట్ల బిచ్చం యివ్వకపోతే వీరు తిరగబడటం కూడా తటస్థిస్తూ వుంది- ఇటీవల జరిగిన ఒక సంఘటన గుర్తుకు తేవటం అవసరమని భావిస్తున్నాను- ఈ సందర్భంలో ఈ మధ్య విజయవాడ అజంతా హోటల్లో భోజనం తీసుకుందామని లోపలికి వెళ్ళుతున్నాను- అక్కడ కళ్ళు, కాళ్ళు అన్నీ సరిగా వున్న ఒక యువకుడు హోటలు ముందు కాని డబ్బులకు ప్రాధేయపడుతూ హోటలుకు వచ్చిపోయే వారికి అడ్డుతగులుతూ వున్నాడు. ఇదంతా చూస్తున్న హోటలు మేనేజరు తమ ప్యూనుచేత అతనిని అవతలికి వెళ్ళమని చెప్పించాడు. కాని అతను అక్కడినుండికదలలేదు. అందువల్ల అతడు బిచ్చగానిని బలవంతంగా వెళ్ళగొట్టవలసి వచ్చింది. దీనికి బిచ్చగాడు కోపోద్రేకుడై హోటలు వ్యక్తిమీద అమాయికత్వాన్ని పొల్పడినాడు. ఇదంతా ఒక్క రెప్పపాటులోనే జరిగి పోయింది. చూస్తూవున్న మేము అంతా విస్తుపోయాము-

కష్టం చేసుకోలేని బిచ్చగాళ్ళకు ధర్మం చేయడం న్యాయమే- కాని ఇలాంటి యువకులు అప్రయోజకులుగా తిరుగుతూ, ధర్మం చేయకపోతే దౌర్జన్యం చేస్తున్నా వాళ్ళను ప్రభుత్వం చూస్తూ వూరుకోవడం సబబు కాదు. ఇట్లు

ఎ. ఎస్. ఆర్. చౌదరి

హయిద్రాబాదు | 27-5-57

సూర్యాపేట చేనేత కాంగ్రెస్

సూర్యాపేట, మే 27

చేనేత కాంగ్రెసు కార్యవర్గ సమావేశము పద్మశాలి సంఘాధ్వర్యమున ఇటీవల జరుపబడి ఏకగ్రీవముగా ఈ దిగువ కార్యవర్గం ఎన్నుకోబడినది.

అధ్యక్షులు:- వల్లాల చంద్రయ్య ఉపాధ్యక్షులు: కాట రాములు, కార్యదర్శి: మోతుకూరి నారాయణ, సహాయ కార్యదర్శి: జిల్లా నారాయణ, కార్యవర్గ సభ్యులు: బిటిప్రోలు నర్సయ్య, కస్తూరియాదయ్య బింజమూరి సత్యము, సూరెపల్లి అచ్చాలు, కాటి ముత్తి లింగము, కాటి గురవయ్య, దేవులపల్లి రాములు.

రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు డ్రైవింగు లైసెన్సులు

హైద్రాబాద్, మే 29

పోలీసు కమీషనరు ఒక ప్రకటనలో యిలా తెలియజేస్తున్నాడు:

రిన్యూయల్ కొరకుగాని, కొత్తగా జారీచేయుటకుగాని యీ కార్యాలయంలో ఇవ్వబడిన మోటారు వాహనాల రిజిస్ట్రేషను సర్టిఫికెట్లు, డ్రైవింగు లైసెన్సులు తయారుచేయబడి సిద్ధంగా ఉన్నవి. ఇంతవరకు తమ సర్టిఫికెట్లు లేక లైసెన్సులు తీసుకోని వారు, కార్యాలయం పనిచేసే వేళలలోవచ్చి వాటిని తీసుకోవలసిందని కోరబడుతున్నారు.

అంతేకాక రిన్యూయల్ లేక కొత్తగా జారీనిమిత్తం యీ ఆఫీసులో ఇవ్వబడే సర్టిఫికెట్లు, లైసెన్సులు ఆదే రోజున తయారుచేసి తిరిగి ఇచ్చుటకై ఇప్పుడు తగిన ఏర్పాట్లు చేయబడినవి. కాబట్టి సదరు సర్టిఫికెట్లు, లైసెన్సులు యీ కార్యాలయంలో ఇచ్చినవారు అదే రోజున వాటిని తిరిగి తీసుకోవాలని మోటారిస్టులకు హెచ్చరిక చేయబడుతున్నది. ఈ సందర్భంలో వారు ఏదైనాఫిర్యాదుచేయదలచిన యెడల ట్రాఫిక్ డిప్యూటీ పోలీసు కమిషనరునుగాని లేక ట్రాఫిక్ అసిస్టెంటు పోలీసు కమీషనరుగాని ప్రత్యక్షంగా కలుసుకుని మాట్లాడవచ్చును.

కన్న శిశువును హత్యచేసినట్లు ఆరోపణ

కాంత అనే అవివాహిత అరెస్టు

హైద్రాబాద్, మే 29

కన్నకుమారుని హత్యచేసిన కాంత అనే అవివాహిత స్త్రీని పోలీసులు అరెస్టుచేసి ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు అంజదుల్లా సిద్దీకిముందు హాజరు పరిచారు.

ఆమె ఆసుపత్రి పాయిఖానాలో ఆ శిశువును విసిరివేసినట్లు ప్రాసిక్యూషన్‌లో ఆరోపించబడింది.

నేడు విచారించబడిన సాక్షులు కాంతకు అనలుగర్భంధారవడంతాము చూడలేదన్నారు.

వివిధ రాష్ట్రాలలో రైల్వే సమస్యలు

కేంద్ర మంత్రితో రాష్ట్ర ముఖ్యమంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, మే 29

రైల్వే ట్రాన్సుపోర్టు అందుకు సంబంధించిన యితర రాష్ట్ర సమస్యల్ని గురించి చర్చించడానికి రైల్వే మంత్రి శ్రీ జగ్జీవనరాంను వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు జూన్ 6వ తేదీన యిక్కడ కలుసుకొంటారు.

రైల్వేరవాణాలను గురించి కేంద్ర మంత్రి వివిధరాష్ట్రాల ప్రతినిధులతో చర్చించడం యిదిప్రథమ పర్యాయం.

అప్పుడప్పుడు రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు సమావేశమై భారత రైల్వేలకు సంబంధించిన వివిధ సమస్యలు తమతమ రాష్ట్రాలలోని ఇబ్బందుల్ని చర్చించాలని అందనాల కమిటీ చేసిన సూచనను ప్రభుత్వం ఆమోదించి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

మహిళా సమాఖ్య సమావేశం

హైద్రాబాదు, మే 29

భారత జాతీయ మహిళా సమాఖ్య ద్వితీయ మహాసభ ఆహ్వాన సంఘ సమావేశం 31-5-57 వ తేదీ శుక్రవారం సా॥ 5 గంటలకు జరుగుతుంది. గాన మీరుతప్పక రాప్రార్థన- ఆహ్వాన సంఘ కార్యాలయంలో సమావేశం జరుగును.

1- మహాసభ ఆహ్వానితుల పేర్లు, 2- మహాసభ ఏర్పాట్ల సమీక్ష 3- ఫండుసమీక్ష సమీక్ష, 4- ఎజెండా ఏర్పాట్ల పరిశీలన, 5- ఇతర విషయాలు.

మంత్రులు: వాస్తవం

న్యూఢిల్లీ, మే 29

పార్లమెంటు సోషలిస్టు నాయకుడు ఆచార్యకృపలానీ నేడు లోకసభలో బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చలో పాల్గొంటూ అవినీతి విషయమై వాస్తవవిషయాలు మంత్రులు రాజీనామాయిచ్చి బయటికి వచ్చినప్పుడే తెలియగలవన్నారు.

డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ, డా॥ జాన్‌మత్తయ్ ఎన్నో రహస్యాలను బయటపెట్టారు- ఇటీవల శ్రీకృష్ణ రాజకుమారి అమృతకౌర్, మహావీర త్యాగి మంత్రి పదవులనుండి బయటపడినారు. వారుండగా శ్రీగుహా అవినీతిని గురించి ఏమి చెప్పగలరు.

తన మంత్రివర్గంలో పాడుపును గురించి శ్రీ త్యాగి పేర్కొన్నారు. ఆయన సగం మంత్రి, పూర్తిమంత్రి అయితే యింకా ఎక్కువ ఆదాచేసే వారు.

రిక్రూటింగ్ పర్యటన కార్యక్రమం

హైద్రాబాద్, మే 29

నికింద్రాబాదు బ్రాంచి రిక్రూటింగ్ కార్యాలయంలోని అఫీషియేటింగ్ అసిస్టెంటు రిక్రూటింగ్ అధికారి శ్రీ కార్తీక్ సింగ్‌గారి పర్యటన కార్యక్రమం వివరాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి:

1957 జూన్ 4వ తేదీ ఎల్లారెడ్డి.
5వ తేదీ బన్సావాడా.
6వ తేదీ బోధన్, ఆర్మూర్
7వ తేదీ నిజామాబాదు
8వ తేదీ కామారెడ్డి
9వ తేదీ నికింద్రాబాదు
20వ తేదీ మిరియాలగూడ, 21వ తేదీకూడా అక్కడ మకాం
22వ తేదీ ఆత్మూరు
23వ తేదీ నికింద్రాబాదు.

పండిబంగారుధరలు

సముద్రాల రాఘవులుగారి చందయ్య దుకాణం.

సిద్దంబర్ బజార్.
టెలిఫోన్ నెం. 4800

హైద్రాబాదు, మే 29

బంగారం	107-8 0
ఆభరణాలు	108-0-0
వెండి 100 తు. కి.	188 0 0
చిల్లర	1-14-6
సవరను	7-10-0

7 వ మహత్తర వారము

ఎ. వి. యమ్. వారి

'మిస్ మేరీ'

ప్రభాత్

హైద్రాబాద్.

కర్నాటక ఫిల్మ్స్ రిలీజ్.

Trupix

ప్రార్థనలు

శుక్రవారంనాడు సెక్రటేరియట్ ఆవరణలో

హైద్రాబాదు, మే 29

తమ అభ్యర్థనలు తీరాలని కోరుతూ వచ్చే శుక్రవారంనాడు సెక్రటేరియట్ ఆవరణలో అందరూ కలిసి 2 నిముషాలపాటు ప్రార్థనచేయాలని ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ జాయింటెడ్ ఉద్యోగులు నిర్ణయించారు

మే 31 వ తేదీన ఉదయం 11 గంటలకు అందరూ తమ కార్యాలయాల్ని విడిచిపెట్టి సెక్రటేరియట్ ఆవరణలో చేరి తమపై కరుణ చూపి సహాయపడవలసిందిగా భగవంతుని కోరుతూ ప్రశాంతంగా రెండు నిముషాలపాటు ప్రార్థనలు జరపాలని విభుల్ని కోరుతూ ఎన్-జి-ఓ-ల సంఘం కార్యదర్శి శ్రీనివాస్ ఆమోదించింది- ఆ ప్రార్థనల అనంతరం తిరిగి తమతమ పనిలో ప్రవేశిస్తారు.

తమ అభ్యర్థనల్ని ప్రభుత్వంవారి దృష్టికి చేయడానికి రాజ్యాంగబద్ధమైన పద్ధతులన్నీ విధంగా ఉపయోగపడుతున్నట్లు వారు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

కర్నూలు, తమిళ ఆంధ్రప్రాంతాల నుండి రాష్ట్రాలపునర్విభజన సందర్భంలో హైద్రాబాద్ తరలి వచ్చిన ఉద్యోగులందరికీ నెలకు 30 రూపాయల అద్దెభత్యం ఇవ్వవలసి యిచ్చి పూర్వహైద్రాబాద్ ఉద్యోగులు, తమతమ సమస్య పేర్కొనాలలో ఉన్న వ్యత్యాసాన్ని తొలగించాలని ఎన్-జి-ఓ-ల సంఘం కోరుతున్నది- జీతవ్యత్యాసం పెరిగిన కారణంగా కరువుభత్యాన్ని పెంచవలెనని కూడ సంఘం అభ్యర్థిస్తున్నది.

(యు-పి-ఐ)

సనత్‌నగర్ ఎన్.జి.ఓ.ల సంఘం

హైద్రాబాదు, మే 29

సనత్‌నగర్ కార్మిక కాలనీలో నివసిస్తున్న ఎన్-జి-ఓ-లు సనత్‌నగర్ ఎన్-జి-ఓ-ల సంఘాధ్యక్షుడు శ్రీ కె. సింగరాచార్య అధ్యక్షతలో సమావేశమై తమకు కేటాయించబడిన క్వార్టర్లలో ఎదురౌతున్న ఇబ్బందుల్ని గురించి చర్చించారు- శ్రీ సింగరాచార్య అధ్యక్షుడుగా శ్రీ వి-వి-సుబ్రహ్మణ్యం కార్యదర్శిగా సనత్‌నగర్ ప్రభుత్వోద్యోగుల సంఘం ఏర్పడింది.

నీటి సరఫరా, ఆరోగ్య, వైద్య సదుపాయాలు మున్నగు వాటి విషయమై ఈ నూతన సంఘం అనేక తీర్మానాలు కావించినది.

మహా గొప్ప విజయవంతమైన.

చమత్కారము కరుణరసములో గూడిన అద్భుత గాథ.

మద్రాస్ టాకీసు వారి

"పాయల్"

తారాగణం

సునిల్‌దత్, రాగిణి, ఆగా, డేవిడ్, బిపిన్‌గుప్త, బేబీరాణి.

దర్శకత్వం: జోసెఫ్ తలియాత్.
సంగీతము: హేమంత్ కుమార్.

ఒకే పర్యాయము:

లిబర్టి హైద్రాబాదు. రాయల్ హైద్రాబాదు.

రేపటినుండి అడ్వాన్సు బుకింగ్. మాసీట్లను ఎక్కువతరగతులకు ముందుగా ఉ॥ 11-0 గం॥ నుండి 1-0 గం॥ వరకు ఆటల సమయమందు రెండుఫిల్మ్ పేటలలో కలదు

త్వరలో: లిబర్టి నాందేడ్.

హన్స్ పిక్చర్స్ రిలీజ్.

Trupix

నేడే సా॥6-30 గం॥ గొప్ప విడుదల.

సంగీతం, సాహిత్యం, భక్తిలో నిండిన ఉత్తమ కథాచిత్రం.

రాజ్ రాణి మీరా

"మీరా" భక్తిచే తన్మయత్వము పొంది భక్తురాలుగా మారిన వారిమనిషి.
"మీరా" భక్తిరసపాటలు ఎల్లప్పుడు పాడును.
'మీరా" దేవాలయములో ప్రవేశించి తిరిగి రాజేరాలేదు.

తారలు: సులోచన, మహిపాల్, లలితాపవార్, రూపాల, తీవారి.

దర్శకత్వం:- జి. పి. పావర్

సంగీతం:- యస్. యన్. తిరుపతి

ప్యాలెస్ - హైద్రాబాద్

రషీద్ మొహతా రిలీజ్.

Edin & Co

విజయా వారి

"పూయా బజార్"

సాగర్, హైద్రాబాద్. ప్యారడైజ్, సికింద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

మోడరన్ థియేటర్స్ వారి

'వీరకంకణం' [తెలుగు]

తారాగణం: ఎన్- టి- రామారావు, రేలంగి, జగ్గయ్య, జమున, కృష్ణకుమారి, గిరిజ, గుమ్మడి, రమణారెడ్డి, వెంకటి, కె. వి. యస్. శర్మ.

దిల్‌షాద్ హైద్రాబాదు. మినర్వా సికింద్రాబాదు. టాకీస్ వరంగల్.

(Cima) పూర్ణా పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి 9 వ మహత్తర వారము నేటి రాత్రి

ఆంజలి పిక్చర్స్

"సువర్ణసుందరి"

[తెలుగు]

తారాగణం: అంజలి, నాగేశ్వరరావు, రాజసులోచన, రేలంగి, గిరిజ, సూర్యకళ, గుమ్మడి, రమణారెడ్డి.

దీపక్ మహల్ హైద్రాబాద్. కమల్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

ప్రభాత్ నిజామాబాద్. హనుమాన్ రాయచూర్. రాజరాజేశ్వరి వరంగల్.

(Trupix) భవిష్యత్ రిలీజ్.

ఆదిహిందూ బాలి[illegible] మాధ్యమిక పాఠశాల

1957 జూన్ నుండి [illegible] ప్రారంభం

హైద్రాబాద్, మే 28

చాదర్ ఘాట్ వద్దగల ఆదిహిందూ బాలికా మాధ్యమిక పాఠశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుండి ఏడవ తరగతిని తెరచుటకు రాష్ట్రప్రభుత్వం అనుమతించినది. ఈ పాఠశాల 1943 లో పదిమంది విద్యార్థులతో [illegible] 286 [illegible] విద్యనిస్తున్నారు. పాఠశాల స్థాపకులు ఎం. బి. [illegible] ఈ సంస్థను ఇంకా అభివృద్ధి పరచుటకు కృషిచేస్తున్నారు.

శ్రీమతి ఎ. సి. కృష్ణారావు

హైద్రాబాద్, మే 29

ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ సలహాసంఘ అధ్యక్షురాలు శ్రీమతి ఎ. చన్నఘంటమ్మ కృష్ణారావు జూన్ 2 వ తేది సాయింత్రం 7-15 గంటలకు మద్రాసునుండి బయలుదేరి బెజవాడ, పశ్చిమగోదావరి జిల్లా, రాజమండ్రి, కాకినాడ, పల్లి గూడెంలలో పర్యటించి నెల్లూరుపేరుగా 12 వ తేదీన మద్రాసుచేరి తిరిగి 17 వ తేదీనహైదరాబాదువచ్చి 25 వ తేదీవరకూండుతారు.

రోటరీక్లబ్ "స్త్రీల రాత్రి"

హైద్రాబాద్, మే 29

రోటరీ క్లబ్ జూన్ 12 వ తేదీన "స్త్రీల రాత్రి" అనే ఉత్సవాన్ని జరుపుతున్నది, ఆరోజున విందు, వినోద కార్యక్రమాలు చాలా ఏర్పాటుచేయబడుతాయి.

రోడ్డు [illegible]

జాతీయ [illegible]

ప్రభుత్వంవద్దకు రాయబారం

హైద్రాబాద్, మే 29

ఆంధ్ర ప్రభుత్వం వేట్ రోడ్డు ట్రాన్స్ పోర్టు, వర్కర్స్ ఫెడరేషన్ ప్రతినిధి వర్గం గత సాయంత్రం ముఖ్యమంత్రిని కలసి ఆంధ్ర ప్రాంతంలోని రోడ్డు ట్రాన్స్ పోర్టు సిస్టమును జాతీయంచేయవలసినదిగా కోరినది. ముఖ్యమంత్రి ప్రభుత్వం ఈ ప్రతిపాదనను పరిశీలించగలదని అన్నారు. తెలంగాణా ప్రాంతములో రోడ్డుట్రాన్స్ పోర్టు సిస్టము ఈవరకే జాతీయంచేయబడిన విషయం పత్రికా పాఠకులు ఎరుగుదురు.

పెకింగ్‌లో బ్రిటిష్ దౌత్య ప్రతినిధి

బిల్సన్ నియామకానికి చైనా ఆమోదం

లండన్, మే 28

పెకింగ్ లో బ్రిటిష్ చార్జిడి అఫేర్స్‌గా ఆర్చిబాల్డ్ డాంకన్ విల్సన్ నామినేషన్‌ను చైనీస్ ప్రభుత్వం ఆమోదించినదని నిన్న సాయంత్రం బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం వారు ప్రకటించారు. డగ్లస్ వాల్టర్. ఓనెల్ స్థానంలో నియమింపబడుతున్న విల్సన్ ప్రస్తుతం రీసర్చి డైరెక్టర్ ఆఫ్ చింగ్ తైబ్రేరియన్ లండన్ లోని విదేశాంగ కార్యాలయపు పత్రముల కీపర్.

[illegible] పర్పాటు చేయడానికి పథకం

హైద్రాబాదు, మే 28

హైద్రాబాదు, సికింద్రాబాదు నగరాలలో పెరిగిపోయిన ట్రాఫిక్‌కు చేక్రమబద్ధం యుటకు నగర పోలీసులు కొత్త పద్ధతుల ఆలోచిస్తున్నారు.

రాత్రిపూట రోడ్డు ప్రమాదాల తగ్గించుటకై నగర పోలీసు, ఎల్టిక్రికు స్విచ్ అరేంజిమెంట్ ద్వారా ప్రమాద ప్రాంతాలలో సిగ్నల్ లైట్ కంట్రోల్స్ ఏర్పాటు చేయదలచారు. ఈ సిగ్నల్ లైట్లు కారు డ్రైవర్లకు కనీసం రెండు ఫర్లాంగుల దూరం నుండే కాన్పించేలా అమర్చబడగలవు. వాటిని చూచి స్పీడును కంట్రోలు చేసుకోవచ్చును. ఉభయ నగరాలలో ఇట్టి లైట్లు ఒక డజను ప్రాంతాలలో ఏర్పరచబడుతవి, కోఠి నుండి మైదాన్ వద్దనుండి సాగర్ చెర్వు కట్ట ఈవలి వైపు అమర్చబడుతాయి. వీనికి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఎ. కె. కె. నంబియార్ ప్రారంభోత్సవం చేయవలసినదిగా కోరబడినారు. ఇంకా సింగల్ లైట్లు గ్రామర్ స్కూలు, ఆబిడ్ రోడ్, అప్జల్ గంజ్ క్రాస్ రోడ్సు, మహిళా కళాశాల (రెసిడెన్సీ, సైఫాబాద్, లక్డికాపుల్ వద్ద ఏర్పరచబడుతవి. ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు బాగా అవగాహన అవుటకు ఇంగ్లీషు, తెలుగు, ఉర్దూలలోన కరపత్రికాలు గూడా పంచబడుతున్నవి.

కాలినడక పర్యటన

హైద్రాబాద్, మే 29

పూర్వ హైద్రాబాదు ప్రభుత్వోద్యోగి సోహరాబ్జీ కావజి 10,600 మైళ్ళ దూరాన్ని కాలినడకలో పర్యటించి నేడు హైద్రాబాదుతిరిగివస్తారు. ఆయన న్యూఢిల్లీ, పంజాబు, బొంబాయి తదితర ప్రదేశాలలో పర్యటించారు.

శ్రీ వి. బి. రాజు

హైద్రాబాద్, మే 29

ప్లానింగ్, అభివృద్ధిశాఖల మంత్రి శ్రీ వి.బి.రాజు జూన్ 3, 4 తేదీలలో జరుగనున్న జాతీయాభివృద్ధి కమిటీ సమావేశంలోను, ఎ.ఐ.సి.సి. సమావేశంలోనూ పాల్గొనే నిమిత్తం నేటి ఉదయం విమానంలో న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఆయన జూన్ 7 వ తేదీన హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునదేమనగా ఆలంపల్లి కాపురస్తులు యీడ్గి చంద్రయ్య వారికు మారులు పెద్ద యీరయ్య చిన్నయీరయ్య కిష్టయ్య గారలకు వికారాబాద్‌లో మున్సిపల్ ఆఫీసు ఎదుట గలట్టి ఒక నుడిగె మరియు 4 గదులు మున్సిపల్ నెం. 4/65, 4/66, 4/67 4 68, 4/69 వాటిని ఖరీదు చేసిబయానా చెల్లించినాము. కావున పై చూపిన ఆస్తికి ఎవరికైన ఎట్టిహక్కులుఉన్న యెడల ఒక వారంరోజులలో ఈ క్రిందివారికి తెలుపగలరు. గడువుదాటిన తరువాత పైకము చెల్లించి రిజిస్టరీచేయించుకోబడును. తదుపరి ఎట్టిఉజరు అంగీకరించబడదు.

ఇట్లు

కొప్పరి అడివప్ప

S/O సైకిల్ రాములు,

వికారాబాద్.

ప్రత్యేక ప్రకటన

హైదరాబాదు పురపాలక సంఘము (బండ్ల కిరాయి శాఖ)

సైకిళ్ల యజమానులందరికి (సొంత మరియు ట్యాక్సీ) యిందుమూలముగా తెలియచేయడమేమనగా, సైకిళ్ల లైసెన్సులు ఏప్రిల్ 1957 నుండి మార్చి 1958 అంతమువరకు ఈ క్రింది రేట్లప్రకారము జారీచేయబడుచున్నవి. వీటిలో టిక్కట్టు వెల 6 నయాపైసలు మరియు ఫారము వెల 6 నయాపైసలు చేరిలేవు.

(1) సొంత సైకిలు- 2 రూపాయలు.

(2) ట్యాక్సీ సైకిలు- 4 రూపాయల 70 నయాపైసలు.

కాబట్టి 15 జూన్ 1957 వరకు యజమానులందరు తమ సైకిళ్లను పురపాలకసంఘములో సమర్పించి ప్లేటు నెంబరును పొందవలెను, 16 వ జూన్ 1957 నుండి నోటీసు ఫీస్ 1 అణా ప్రతి నెంబరు ప్లేటుమీద వేయబడును, మరియు చట్టప్రకారముఎప్పుడైనను, ఎచ్చటనైనను, సైకిలు తప్పుచేయబడును. ఇట్లు అప్పుచేయబడిన సైకిళ్లవిషయములో పన్నే కాకుండా సొంత సైకిలుమీద 2 రూపాయల 56 నయాపైసలు, ట్యాక్సీ సైకిలుమీద 4 రూపాయల 26 నయాపైసలు జాబితా కింద వసూలుచేయబడును. ఇంతేకాక, ఫారము వెల, రుసుము కూడ వసూలుచేయబడును.

కమిషనర్

హైద్రాబాదు, పురపాలక సంఘము.

కస్తూర్‌బా గాంధి నేషనల్ మెమోరియల్ ట్రస్టు.

ప్రకటన

కస్తూర్‌బా గ్రామ సేవక్ శిక్షణ విద్యాలయం హైద్రాబాద్ (ద) యందు ఉపాధ్యాయి పదవి కొరకు తెలుగు భాషయందు ప్రవీణత గలిగిన మహిళలనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థినులు కనీసము ఇంటర్ మీడియెట్ ప్యాసై యుండవలెను. పట్టభద్రులకు అనుభవముగల ఉపాధ్యాయిలకు ప్రాముఖ్యము యివ్వబడును. ఈ పదవికి రిటైరైన మహిళా ఉపాధ్యాయిలు కూడ దరఖాస్తులు పెట్టుకొనవచ్చును, కనీసపు వేతనము రు. 100 నుండి రు. 150 వరకు ఉండును. ఉచిత గృహ వసతి గలదు. దరఖాస్తులు కార్యాలయపు ప్రతినిధి కె. బి. యస్. యమ్. ట్రస్టు, సుల్తాన్ బజార్ హైద్రాబాదు వారికి 8-6-57 తేదీ లోపున అందునట్లు పంపవలెను.

ఇంటర్వ్యూ కొరకు పిలచిన యెడల వారి స్వంత ఖర్చుతో హాజరు కావలెను.

ది ప్లానెట్ సైకిల్ అండ్ మోటార్ కం. (హైద.) లిమిటెడ్, సికింద్రాబాదు.

నోటీసు

పై కంపెనీ షేర్‌హోల్డర్ల యొక్క రెండవ సాంవత్సరిక సమావేశము కంపెనీ రిజిస్టర్డ్ ఆఫీసునందు శుక్రవారం (21-6-1957) సా॥ 4-0 గంటలకు సభ్యులకు ప్రత్యేకముగా పంపబడినటువంటి సమావేశపు నోటీసులో నమోదుచేయబడిన విషయము చర్చించుటకుగాను జరుగును.

బోర్డువారి అనుమతిన

సం॥ యన్. డి. శ్రీరంగాచారి

మేనేజింగ్ డైరెక్టరు.

సికింద్రాబాదు

తే॥ 29-5-1957

ప్రజల కోరికపై తిరిగి మరొక పర్యాయము ప్రదర్శింపబడుచున్నది.

వాహినీ ప్రొడక్షన్సు వారి

భాగ్యరేఖ (తెలుగు)

తారాగణం: జమున, యన్.టి. రామారావు, జానకి, రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతం.

నిర్మాతలు: పొన్నలూరి బ్రదర్స్. దర్శకత్వం: బి. యన్. రెడ్డి.

తదుపరి మార్పు:

రహత్ మహల్ ముషీరాబాద్.

పూర్ణావిడుదల.

Cima.

Edited Printed&Published by N Narottam Reddy
M.A For the Golkonda Patrika Ltd at the
Golkonda Press Hyderabad

[illegible]న ఏకీకరణ, ఆయుధ విసర్జనకు అగ్రరాజ్యాల సమావేశం

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ అడినాయర్ సూచన

వాషింగ్టన్, మే 29

జర్మనీ ఏకీకరణ సమస్యను పరిష్కరించడానికి నాలుగు అగ్ర రాజ్యాల సమావేశం జరిపితే విజయవంతం అవుతుందని పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ కోనార్డు అడినాయర్ నిన్న యిక్కడ విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. అట్టి సమావేశంలో నిరాయుధీకరణ విషయమైకూడ ఒప్పందానికి రావచ్చునని ఆయన నన్నారు.

నిరాయుధీకరణ ఒప్పందానికి రాయబారాలు జరపడం చాల సంవత్సరాలు పట్టవచ్చునన్నారు. నిరాయుధీకరణ విషయమై ఒప్పందంకుదిరితే జర్మనీలోని ఒకభాగాన్ని వాయు పరిశీలనకు అంగీకరించడం జరుగుతుందని ఆయనన్నారు.

ఎవరైనా తమపైకి దండెత్తితే ఆ దురాక్రమణను నిరోధించడానికిగాను జర్మనీకి ఎక్కువ ఆయుధాల్ని కల్గించాలని ఆయనన్నారు.

అణు ఆయుధాలు అమెరికావద్దనే ఉండాలని వాటిని విదేశాలకు యివ్వడానికి అమెరికా చట్టం అనుమతి యివ్వదనీ ఆయన పేర్కొన్నారు.

జర్మనీకి ఆయుధాల్ని ఏర్పాటుచేయడం వలన సోవియట్ రష్యా భయపడవలసింది ఏమీ లేదని ఆయనన్నారు.

రెడ్డి బాల-బాలికా హాస్టళ్లు

చేరగోరువారు 10 లోగా దరఖాస్తులు పెట్టుకోవాలి

హైద్రాబాద్, మే 29

నారాయణ గూడాలోని రెడ్డి గరల్స్ హాస్టలు ఆబిడ్ రోడ్డులోని బాయ్స్ హాస్టలు జూన్ 16 వ తేదీన తెరువబడుతవి. ఇందు చేరదలచు విద్యార్థి విద్యార్థినులు జూన్ 10 వ తేదీలోగా డిపాజిటు మొత్తం రు. 30 తో సహా దరఖాస్తులు పంపుకొనవలెను.

ఆహారధాన్యాలధరలు పెరుగుట వల్ల హాస్టలు నెల ఫీజు రు. 2-8-0 హెచ్చింపబడినది- ఫర్నీచరు అవసరము లేనివారు నెలకు రు. 31 ఫర్నీచరు కావలసినవారు నెలకు రు. 34-8-0 కట్టాలి. స్కాలర్ షిప్‌లకై దరఖాస్తులు పెట్టుకొనడానికి ఆఖరు తేదీ జులై 15.

పై హాస్టలు ఆఫీసు లందు 0-12-0 చెల్లించి దరఖాస్తు ఫారముల పొందవచ్చును.

నకిలీ చంద్ర గ్రహం

ప్రయోగానికి కొత్త తేదీ

వాషింగ్టన్, మే 29

మానవ నిర్మితమైన మొట్టమొదటి నకిలీ చంద్రగ్రహాన్ని అమెరికా బహుశా వచ్చే వసంతఋతువులోపుగా ఎగురవేస్తుందని రాబోయే భౌతిక భూగోళ సంవత్సరంలో అమెరికా కృషికి ఆధ్వర్యం వహిస్తున్న శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

ఈ సంవత్సరం సెప్టెంబరు మాసములో ఇలా ఎగురవేయాలని ఆదిలో కాలనిర్ణయం జరిగిందనీ, కాని భూచుమిట్టూ తిరిగేటందుకు గాను సుమారు 800 మైళ్లు అంతరిక్షంలోకి ఈ నకిలీ చంద్రగ్రహాన్ని ఎగురవేయడంలో గల కొత్త చిక్కుల క్లిష్టత కారణంగా ఈ తేదీ మార్చబడిందనీ శాస్త్రజ్ఞులు అన్నారు. నకిలీ చంద్ర గ్రహ కార్యక్రమం మాట అటుంచి, అంతర్జాతీయ భౌతిక భూగోళ సంవత్సరపు అమెరికా వివిధ పరిశోధన కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతున్నవనీ, చాలా శాస్త్ర విజ్ఞాన కేంద్రాలు ఇప్పటికే ఏర్పాటుచేయబడినాయనీ ఆ శాస్త్రజ్ఞులు పత్రికటించారు.

త్వరలో నయాపైసల అధిక ప్రచారం

లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 29

దేశంలో నయాపైసలు అనన్య ప్రచారం లోనికి రావడానికి ఎక్కువ కాలం పట్టదని లోకసభలో శ్రీ ఎస్. కేశవయ్యంగార్ ప్రశ్నకు జవాబిస్తూ ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ భగత్ అన్నారు. 1957 మే 15 వ తేదీకి 18 కోట్ల 90 లక్షల నయాపైసలు విడుదలచేయబడినవని ఆయన నన్నారు. రోజుకు 85 లక్షల చొప్పున ఈ నాణెములు తయారవుతున్నవని ఆయన అన్నారు.

కొత్త నాణెముల వలన చాల అసంతృప్తి కరమైన పరిస్థితులు ఏర్పడిన విషయం ప్రభుత్వానికి తెలుసునా అని ప్రశ్నించగా ఆ నాణెములలో ఉపయోగించబడిన లోహాలు తదితర అంశాలకు సంబంధించిన ప్రకటన లోకసభలో ప్రవేశ పెట్టబడి, సుదీర్ఘ చర్చ అనంతరం సభ్యులచే ఆమోదించబడినట్లు మంత్రి తెలియజేశారు.

ఆగస్టు 17 కూడా సెలవు

హైద్రాబాద్, మే 29

1957 ఆగస్టు 17 వ తేదీ శనివారం కూడా రాష్ట్రమంతటా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పబ్లిక్ సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. నెగోషియబుల్ యిన్‌స్ట్రుమెంట్స్ చట్టం క్రింద మాత్రం ఆరోజు సెలవు దినంగా పరిగణింపబడదు. ఈ సెలవు కూడా భారతదేశం స్వాతంత్ర్యం పొందిన దశాబ్దం గడిచిన సందర్భంగానూ, ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామ శతాబ్ద్యుత్సవ సందర్భంగాను ఇవ్వబడింది. దీనికి బదులుగా ఆగస్టు 24 వ తేదీ శనివారంనాడు కార్యాలయాలు పనిచేస్తవి.

రామకృష్ణ మెడికల్ ట్రైనింగ్ కాలేజి కార్యవర్గం

హైద్రాబాద్, మే 29

ఇటీవల రామకృష్ణా మెడికల్ ట్రైనింగ్ కాలేజి హైద్రాబాదు వారు సమావేశమై కళాశాలను నడుపుటకు ఎగ్జిక్యూటివ్ కమిటీని నామినేట్ చేశారు. కొత్తగా ఎన్నికలు జరిగేవరకు ఈ కమిటీ అధికారంలో ఉంటుంది. శ్రీమతి జి. విజయలక్ష్మి అధ్యక్షురాలు ఎ. నారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు ఎన్. హనుమంతరావు కార్యదర్శి శ్రీమతి కె. వాణికుమారి జాయింట్ సెక్రెటరీ వీరు కాక 8 మంది సభ్యులుగూడా కలరు.

దొంగతనాలు, చావులు

హైద్రాబాద్, మే 29

పార్వతీ పురంలో బావిలో పడ్డ సబ్బును తీసే ప్రయత్నంలో బాలమ్మ అనే యువతి మరణించినది.

మిర్జాల్ గూడాలో విఠల్ రావు అనే అతని ఇంట దొంగతనం జరిగి రు. 500 విలువగల ఆస్తి అపహరింపబడినది.

ఉప్పర్ గూడాలోని ఒక జాగీర్దార్ ఇంట దొంగతనం జరిగి రు. 1000 విలువగల ఆస్తి దొంగిలింపబడినది.

తటస్థవైఖరి: కామన్వెల్తు విధానం

గైట్ స్కెల్ అభిప్రాయం

డార్జింగ్, మే 29

బ్రిటిష్ కార్మిక పక్షనాయకుడు గైట్ స్కెల్ కామన్వెల్తులో భారత దేశస్థాయి తటస్థ వైఖరికిస్థానం ఉన్నదిగాని నియంతృత్వం వర్ణవివక్షణలపై తటస్థ విధానానికి కాలులేదని కామన్వెల్తు సోషలిస్టుపార్టీల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. కామన్వెల్తులోని 60 కోట్ల మంది ప్రజల్ని ప్రస్తావించి ఈ దేశాలలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వర్ధిల్లేటట్లు చేయడం తమ విద్యుక్తధర్మమన్నారు.

కొత్తగా స్వాతంత్ర్యాన్ని పొందిన దేశాలలో జాతీయభావం పెంపొందుతుండడాన్ని ప్రస్తావించి అది చాలా బలమైనదీ, ఆహ్వానించదగ్గదీ అని ఆయనన్నారు.

దక్షిణ ఆఫ్రికా కార్మిక పక్షానికి అనుమతివ్వని దక్షిణఆఫ్రికా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఈసమావేశం ఒక తీర్మానం చేసింది.

వోదెల గ్రామ దేవస్థానకమెటి

వోదెల, మే 27

తాలూకా సుల్తానాబాద్ వోదెల గ్రామంలోని మల్లికార్జున దేవస్థానకమెటీ ఇటీవల సమావేశమై జాతర సందర్భంలో వచ్చు యాత్రికులకు దీపాలు ధర్మశాల నీరువగైరా సౌకర్యముల కలిగించుటకై నిశ్చయించినది. ఇప్పటివరకు ఈదేవాలయ అభివృద్ధికై రు. 8 వేల వరకు ఖర్చుచేయబడినవి. దేవాలయంలో బావి త్రివ్వబడి కాంపౌండు గోడకట్టించబడినది. ప్రజలకు సమపాయాలు కల్పించుటకై పన్నెండుగురు సభ్యులతో ఏర్పరచబడిన కమెటీలో ఈదిగువపేర్కొన్న వారుకలరు:-

వీరేంద్ర బహద్దురు అధ్యక్షులు, రాసువంచ్రీదాస్ చౌధరి కార్యదర్శి, బంగం పద్రయ్య సభ్యుడు (పూజారి) బంగం మల్లయ్య, ఇంకా వీరుకాక ఏడుగురు సభ్యులు కలరు.

ఆంధ్రలో గ్రామీణ విశ్వవిద్యాలయం

నెలకొల్పే అవకాశాలపరిశీలనకు కమిటీ నియామకం

హైద్రాబాద్, మే 29

డి. హెచ్. హెచ్. హన్నాసూనించినప్రాతిపదికపై ప్రతిపాదిత గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రంలో నెలకొల్పడం సాధ్యమో కాదో పరిశీలించి మూడోనెలలలో నివేదికనుసమర్పించవలసిందని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం డా॥ బి. రామచంద్రా రెడ్డి అధ్యక్షుడుగా 9 గురు సభ్యుల కమిటీని నియమించినది. ఆ విశ్వవిద్యాలయంక్రమేణా అభివృద్ధిపరచబడాలో లేక నిర్ణీత సంవత్సరాలలోనో కూడ ఆ కమిటీ సిఫార్సు చేస్తుంది.

పన్నుల హెచ్చింపుకు నిరసనగా నిరశనదీక్ష

హైద్రాబాద్, మే 29

విజయనగరం మునిసిపాలిటీఇండ్లు మరియు తదితర ఆస్తిపన్నుల హెచ్చించినందుకుగాను సాంఘిక కార్యకర్త ఆర్. వి. రామారావు నిరశనదీక్షను పూనారు.

యు. ఎస్. ఐ. [illegible] విలేఖరుల పర్యటన ఏర్పాటు

ప్రధాని నెహ్రూ విమర్శ

న్యూఢిల్లీ, మే 28

భారత ప్రభుత్వంతో ముందుగా సంప్రతించకుండానే అమెరికా సమాచారశాఖవారు కొందరు విలేఖరులను యు. పి. లోని రిహాండ్ డాంకు తీసుకొని వెళ్ళారని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

ప్రభుత్వంతో సంప్రతించకుండా యికముందు అట్టి పర్యటనలను ఏవీ ఏర్పాటు చేయరాదని అమెరికా సమాచార శాఖకు సలహా యివ్వడం జరిగిందని శ్రీ వలియుల్లా ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ శ్రీ నెహ్రూ తెలిపారు.

నారు దానికి అంగీకరించారు.

ఆ విలేఖరుల పర్యటన విషయం చివరి నిమిషంలో ప్రభుత్వ దృష్టికి వచ్చిందనీ, అప్పుడే ఆ పర్యటన జరగకుండా చేయడం సాధ్యపడలేదనీ శ్రీ నెహ్రూ తెలిపారు.

విదేశీ రాయబారుల క్రింద పని చేసే ఏజన్సీలు అట్టి పనులకు పూనుకోవచ్చా అని ప్రశ్నించగా "ప్రభుత్వ పూర్వానుమతిని పొందనిదేలా చేయకూడదు" అని శ్రీ నెహ్రూ తెలిపారు.

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ కేంద్రప్రభుత్వంలో ఉపమంత్రిగా శ్రీ కొత్త రఘురామయ్యచే మే 21 వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతిభవనంలో ప్రమాణ స్వీకారం చేయిస్తున్నప్పటి చిత్రం. హోంమంత్రి పంత్‌ను కూడ యిందు చూడనగును.

ప్రమాణస్వీకారం ఎన్నిక ట్రిబ్యునల్ తీర్పు

హైద్రాబాద్, మే [illegible]

శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం నుండి శ్రీ వి. చంద్రచూడామణిదేవ్ ఎన్నికను ఛాలెంజి చేస్తూ శ్రీ [illegible] శంకరరావు నాయుడు పెట్టుకొన్న దరఖాస్తును విచారించి ట్రిబ్యునల్ అధ్యక్షుడు శ్రీ టి. హెచ్. ఎం. [illegible] శివయ్య తీర్పు నిచ్చారు.

ఈ నియోజక వర్గంలో [illegible] దారు ఐక్యకాంగ్రెస్ ఫ్రంట్ [illegible] పోటీ చేశాడు. గెలిచినవ్యక్తి [illegible] త్రిదు. దరఖాస్తుదారుకు [illegible] వచ్చాయి. శ్రీ దేవ్‌కు 27460 [illegible] వచ్చాయి. ఈ ఎన్నిక అక్రమం [illegible] సాధించబడిందని శ్రీ నాయుడు [illegible] ఖాస్తు పెట్టుకున్నారు.

ఆదిలాబాద్ జిల్లాలో పెనాల్టీల సస్పెన్షన్

హైద్రాబాద్, మే 29

ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వ భూములను సాగుచేసిన తప్పుడు హరిజనులు, కొండజాతులవారు, ఇతరులు వెనుకబడిన తరగతుల వారిపై రెవెన్యూ అధికారులు విధించిన పెనాల్టీలను రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు నేడు సస్పెండు చేశారు.

ఈ చర్య కొరకు డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జి. వి. పీతాంబరరావు ఎం.ఎల్.ఏ. మంత్రివద్దకు రాయబారం వెళ్లారు. (ఎ.ఎన్.ఎస్)

ఆంధ్రలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు

109 నెలకొల్పడానికి ఒప్పంద.

హైద్రాబాద్, మే 29

యు.ఎన్.ఐ.సి.ఇ.ఎఫ్ సహాయంతో ఆంధ్ర ప్రదేశ్‌లోని కమ్యూనిటీ ప్రాజెక్టు మరియు ఎన్.ఇ.ఎస్. బ్లాక్ ప్రాంతములందు 109 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు తెరువబడగలవు.

ఈసందర్భంలో యు.ఎన్.ఐ.సి.ఇ.ఎఫ్. ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ వైద్య ప్రజారోగ్య వైద్యశాఖ [illegible] చాన్ని చేసుకున్నారు.

స్టూడెంట్సు కాలేజీ అండ్ స్టూడెంట్సు ఇన్‌స్టిట్యూట్

యన్. మనోహర్‌రావు (ప్రిన్సిపాల్)

బి. 2, 301-302, తూర్పు బజార్, ఫోన్: 5042, హైద్రాబాదు-(ద)

స్థాపితము: 1941.

యమ్. మూర్తి, యమ్, ఎ.
వైస్ ప్రిన్సిపాల్.

శ్రీమతి రత్నారావు
గణితశాస్త్రం,

ఏ.బి.రావు, బి.యస్.సి; బి.టి;యల్.యల్.బి;
మేనేజరు.

హెచ్. పండిట్ రావు బి.ఎ.యల్.యల్.బి.
సూపరింటెండెంట్ అండ్ హెడ్ సివిక్స్ అండ్ చరిత్రశాఖలు.

ఏ. కె. రావు
వార్డెన్.

ఈ క్రింది పరీక్షలకు తర్ఫీదుచేయుటకు మేము ఎల్లప్పుడు సిద్ధము.

1. హెచ్. యస్. సి. (సప్లిమెంటరీ)
2. ఆంధ్ర మెట్రిక్.
3. అలిగర్ మెట్రిక్. (మహిళలకు మాత్రమే, సమయము 12-30 గం॥ నుండి 4-30 గం॥ వరకు ప్రత్యేక పరదాఏర్పాట్లుగలవు. బాలురకు ప్రవేశములేదు)
4. మద్రాస్ అండ్ ఆంధ్ర యూనివర్సిటీల ఇంజనీరింగ్ క్లాసులు.

కిండర్ గార్టెన్ ప్రాథమిక సెక్షన్లు కూడ గలవు. మేము అనుభవజ్ఞులైన అనేక ఉద్యోగుల సముదాయమును కలిగి ఉన్నాము. వీరు చాలమట్టుకు యమ్. ఏ. లు, సైన్సు, లెక్కలు, ఆర్ట్స్‌లో డబుల్ గ్రాడ్యుయేట్లు అయి ఇతర సంస్థలలో అనుభవముగాక మా సంస్థలోనే 16 సం॥ ల బోధనానుభవము కలిగియున్నారు. ఇట్టివారు చాలవరకు వయోవృద్ధులు వారిచే ప్రత్యేకించబడిన సైన్సు, లెక్కలు, ఇంగ్లీషు, చరిత్ర, భూగోళము, సివిక్స్, డొమెస్టిక్ సైన్సు శాస్త్రములలో గొప్ప ప్రవీణతకలిగినవారు 82 మంది ఉన్నారు.

మా కొరవకలిగిన ఉద్యోగి సముదాయమునకు వారిచే ప్రత్యేకించబడిన శాస్త్రములలో బోధించుటకు గాను మేము ఈ క్రింది పరికరములను కలిగిఉన్నాము.

(ఎ) యు. యస్. ఐ, యస్. వారిచే సప్లయిచేయబడు ఫిలిమ్స్ యొక్క 16 యం. యం. ఆర్. సి. ఏ. టాకీ ప్రొజక్టర్ - హైద్రాబాదు, మెట్రోగోల్డువిన్ మేయర్ - బాంబె అండ్ మద్రాసు, బ్రిటిష్ ఫిలిమ్ కార్పొరేషన్, బి. ఓ. సి- సికింద్రాబాదు, రస్కిన్ లైబ్రరీ- హైద్రాబాదు అండ్ లైట్‌హౌస్ టాకీస్ ఎడ్యుకేషనల్ సొసైటి- హైద్రాబాదు (అన్ని రకముల విద్యావిషయములపై)

(బి) మ్యూజిక్ ల్యాంటరన్.

(సి) 65 పటములు- చరిత్ర, భూగోళశాస్త్ర క్లాసులకు.

(డి) 123 స్లైడ్సు (వివరములుగల పటములు) సివిక్స్, జనరల్ సైన్సు, హిస్టరీ ఆఫ్ సివిలిజేషన్ క్లాసులకు.

(ఇ) బాలబాలికలకు సంగీతము బోధించుటకుగాను, అందమైన పియానో, ఫిడేలు, తబలాలు, హార్మోనియములు, పూర్తి ఆర్కెస్ట్రా కలవు.

(యఫ్) ప్రకృతిశాస్త్రము, రసాయనశాస్త్రము, జీవశాస్త్రము బోధించుటకు శ్రేష్ఠమైన లేబొరేటరీ.

(జి) ఉయ్యాలలు, జారుడు బల్లలు, గుర్రములు (కొయ్యవి) మూడుగాళ్ల సైకిళ్లు, జంపింగ్ గుంటలు గలవు.

(హెచ్) పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడే మంచి పుస్తకముల లైబ్రరీ.

నోటు:- 1943 సం॥ లో మా ఇంజనీరింగ్ విద్యార్థులు మద్రాసు టెక్నికల్ పరీక్షలలో ప్రథమ మొదటి స్థానములు పొందిరి. 1944 సం॥ లో అప్పటి హైద్రాబాదు గవర్నమెంటు మా సంస్థలో గెలుపొందిన విద్యార్థులకు ఉద్యోగము లిచ్చుటలో తగిన ప్రోత్సాహము ఇవ్వలేదు గనుక మేము మా క్లాసులను మూసివేయవలసివచ్చింది. అయితే ఇప్పటి అధికారవర్గమునకు ఇలాంటి విద్యార్థులు కావలసిఉన్నారు. గనుక మేము తిరిగి [illegible] క్లాసులు ప్రారంభించుచున్నాము.

యన్. మనోహర్ రావు
ప్రిన్సిపాల్.

నోటు:- క్లాసులు 1957 సం॥ జూన్ 6 వ తేది నుండి ప్రారంభము. ఇంగ్లీషు, తెలుగు, ఉర్దు భాషలలో బోధన ఉండును.